ప్రజాశక్తి
శుక్రవారం 31 జనవరి 2025 8 పేజీలు

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

సిపిఎం బలమైన శక్తిగా ఎదుగుతోంది..!

◆మహాసభలు అందుకు దోహదపడతాయి
◆కమ్యూనిస్టులకు గొప్ప చరిత్ర ఉంది
◆సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు

పత్రికా విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి .శ్రీనివాసరావు, పక్కన డి రమాదేవి, మూలం రమేష్

ప్రజాశక్తి-నెల్లూరు

సిపిఎం రానున్న రోజుల్లో బలమైన రాజకీయ శక్తిగా ఎదుగుతోందని, అందుకు మహాసభల్లో చర్చించి, పోరాటాలకు రూపకల్పన చేస్తామని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు అన్నారు. గురువారం నగరంలోని జెట్టి శేషారెడ్డి విజ్ఞాన కేంద్రంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. నెల్లూరులో జరుగుతోన్న మహాసభల నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా 5 ప్రాంతాల్లో మేధావులతో సదస్సులు, చర్చలు నిర్వహించామన్నారు. వాటి ఆధారంగా ప్రత్యామ్నాయ ప్రణాళికను రూపొందించుకుంటామన్నారు. ఆ ప్రాతికపదిన కమ్యూనిస్టులను, సిపిఎం, వామపక్ష పార్టీలు, ప్రజాతంత్ర వాదులు,అభ్యుదయశక్తులు,లౌకిక వాదులు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విధానాలను వ్యతిరేకిస్తున్న వారందరినీ కలుపుకొని ఒక విశాలమైన వేదిక ద్వారా ఐక్య ఉద్యమాలకు ఈ మహాసభ పిలుపు నిస్తుందన్నారు. నగరంలో 1,2, 3 తేదీల్లో సిపిఎం రాష్ట్ర 27వ మహాసభలు జరగనున్నాయని, అనిల్ గార్డెన్స్ లోని కామ్రేడ్ సీతారాం ఏచూరి ప్రాం గణంలో రాష్ట్ర ప్రతినిధుల సభతో ప్రారంభమవుతా యన్నారు. 1978లో ఎమర్జెన్సీ అయిపోయిన అనంతరం నెల్లూరులో సిపిఎం రాష్ట్ర 13వ మహాసభలు విజయ వంతం గా నిర్వహించుకున్నామన్నారు. కమ్యూనిస్టు యోధుడు పుచ్చలపల్లి సుందరయ్య సారధ్యంలో ఈ మహాసభలు జరిగాయన్నారు. ప్రస్తుత మహాసభల సన్నాహంలో భాగంగా నగరంలో 27 ,28 ,29 మూడు రోజులపాటు సాంస్కృతిక ఉత్సవాలు నిర్వహించామన్నారు. ఈ ఉత్సవాల ను ప్రజలు ఎంతగానో ఆదరించారని, ప్రజలను చైతన్య పరిచే విధంగా కళాకారులు కళారూపాలను ప్రదర్శించా రన్నారు. ఈ ఉత్సవాల్లో ప్రముఖ సినీ నిర్మాత తమ్మా రెడ్డి భరద్వాజ, ప్రముఖ వాగ్గేయ కారుడు, తెలంగాణ ఎమ్మెల్సీ వోలేటి వెంకన్న పాల్గొని ప్రజలను చైతన్యపరి చారన్నారు. ఈ మహాసభలకు రాష్ట్ర నలుమూలల నుంచి రాష్ట్ర ప్రజలను వేధిస్తున్న ఐదు ప్రధాన సమ స్యల మీద, ఐదు పతాక యాత్రలో ప్రారంభమయ్యాయ న్నారు. ఈ ఐదు పతాక యాత్రలు ఈ నెల 31వ తేదీ రాత్రికి నెల్లూరుకు చేరుకుంటా యన్నారు. ఈ యాత్రను అన్నింటిని ఫిబ్రవరి ఒకటో తేదీన మహాసభ ప్రాంగణం లో ఆహ్వానం పలికి పతాక ఆవిష్కరణ కార్యక్రమాలు నిర్వహించి సిపిఎం రాష్ట్ర 27వ మహాసభలు ప్రారంభించుకుంటామన్నారు. ఈ మహాసభలకు కేంద్ర పరిశీల కులుగా సిపిఎం ఆల్ ఇండియా నాయకులు, పొలిట్ బ్యూరో సభ్యులు బృందాకరత్, ఎంఎబేబి, బీవీ రాఘవులు, సెంట్రల్ సెక్రటేరి యట్ సభ్యులు అరుణ్ కుమార్ హాజరవుతారన్నారు. ఈ మహా సభలకు రాష్ట్రం నలుమూలల నుంచి సుమారు 500 మంది ప్రతినిధులు, ప్రజాస్వా మ్య హక్కులు కోల్పోతున్న దశలో పోరాటాలు చేసి అనేక నిర్బంధాలను ఎదుర్కొన్న కార్యకర్తలు నాయకు లు హాజరవు తున్నట్లు తెలిపారు. సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ మాట్లాడుతూ జిల్లాలో కమ్యూనిస్టు ఉద్యమంల్లో 26 మంది



▶ 2లో

నేడు నగరానికి పతాక జాతాలు రాక..

ఐదు చోట్ల నుంచి ఆగమనం

విజయవాడ చేరుకున్న విశాఖ జాతా..

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

నెల్లూరు నగరంలో ఫిబ్రవరి 1,2, 3 తేదీల్లో జరగనున్న సిపిఎం 27వ రాష్ట్ర మహాసభల విజయవంతం కోసం ప్రజల సమస్యల పరిష్కారంకోసం రాష్ట్ర నలుమూల నుంచి ప్రారంభమైన ఐదు విప్లవ పతాకా జాతాలు నేడు నగరానికి చేరుకోనున్నాయి. రాష్ట్రంలో సిపిఎం ఆధ్వర్యంలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం జరుగుతోన్న పోరాటాలకు సూచకంగా ఈ జాతాలు జరుగుతున్నాయి. రాష్ట్రంలోని ఐదు ప్రాంతాల్లో మేధావులతో సదస్సు నిర్వహించి, చర్చలు జరిపారు.. తొలుత విశాఖ ఉక్కు పరిశ్రమను ప్రయివేటీకరణ చేయరాదని, ఆ పరిశ్రమను పరిరక్షించేందుకు ప్రభుత్వం నిధులు కేటాయించాలని డిమాండ్ చేస్తూ పతాక యాత్ర ప్రారంభించారు. .రెండవది పోల వరం ప్రాజెక్టు నిర్వాసితులకు ప్రభుత్వం నష్టపరిహారం అందజేయాలని, వారందరికీ పునరావాసం కల్పించే ఏర్పాట్ల చేయాలని, 2013 భూసేకరణ చట్ట ప్రకారం భూమి కోల్పోయిన వారందరికీ నష్టపరిహారం అందించిన తర్వాతే ప్రాజెక్టు పనులు ప్రారంభించాలని డిమాం డ్ చేస్తూ పతాకయాత్ర నిర్వహిస్తున్నారు. మూడోవది రాష్ట్ర రాజధాని అమరావతి నిర్మాణం పూర్తి చేయాలని, రాష్ట్రానికి శాశ్వత రాజధాని అమరావతిగా చట్టం తీసుకురావాలని డిమాండ్ చేస్తూ తాడేపల్లి ప్రాంతం నుంచి మూడవ పతాక యాత్ర సాగుతోంది. నాల్గవది నంద్యాల, కర్నూలు, అనంతపురం ప్రాంతాల్లో సోలార్ రెన్యుబుల్ ఎనర్జీ పేరుతో ప్రధానితో పాటు పలు కార్పొరేట్ కంపెనీలకు భూములు అప్పచెప్పే ప్రయత్నాన్ని వ్యతిరేకిస్తూ, స్మార్ట్ మీటర్లు ఏర్పాటు చేసే ప్రయత్నం విరమించుకోవాలని పతాకయాత్ర నిర్వహిస్తున్నారు. ఐదోది జమ్మ లమడుగు ప్రాంతం నుంచి కడప జిల్లాలో ఉక్కు ఫ్యాక్టరీ నిర్మించాలని ఐదవ పతాక యాత్ర సాగుతోంది. ఈ ఐదు పతాక యాత్రలు నేడు రాత్రికి నెల్లూరుకు చేరుకోనున్నాయి. ఈ యాత్రను అన్నింటిని ఫిబ్రవరి ఒకటో తేదీన ప్రతినిధుల సభ జరిగే అనిల్ గార్డెన్ (సీతారాం ఏచూరి) ప్రాంగణంలో ఆహ్వానం పలకనున్నారు. రాష్ట్ర నలుమూలల నుంచి ప్రజలను చైతన్యం చేస్తూ జాతాలు సాగుతున్నాయి..

జమ్మలమడుగులో ప్రారంభమైన కడప జాతా

భూ సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి

ప్రజాశక్తి-నెల్లూరు

భూముల రీసర్వే, రెవెన్యూ సదస్సు ల్లో వచ్చిన పలురకాల భూ సమస్యలను సంతప్తికరస్థాయిలో పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ కార్తీక్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో నెల్లూరు, ఆత్మకూరు రెవెన్యూ డివిజన్ పరిధిలోని తహాశీల్దార్లు, సర్వేయర్లతో జేసీ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ రీసర్వే గ్రామసభల్లో వచ్చిన ప్రతి అర్జీని ఆన్‌లైన్‌లో నమోదు చేసి అర్జీలకు నాణ్యమైన పరిష్కారం చూపాలన్నారు. ఎఫ్ లైన్ సర్వే, పట్టా సబ్ డివిజన్ దరఖాస్తులు పెండింగ్ ఉండ కూడదన్నారు. ప్రతిరోజూ కూడా రెవెన్యూ డివిజనల్ అధికారులు మండల స్థాయిలో పెండిరగ్ అంశాల ప్ఫై సమీక్ష చే య ాల న్నారు. ప్రతి వారం మంగళ లేదా బుధ వారాల్లో పోలీసు స్టేషన్ హౌస్ ఆఫీసర్, తహశీల్దారు ప్రజలకు అందుబాటులో వుండి క్షేత్రస్థా యిలో సివిల్ భూసమస్యల పరిష్కారంపై దష్టిపెట్టి పరిష్కరి ంచేందుకు చర్యలు చేపట్టాలన్నారు.రెవెన్యూ అధికారులందరూ బాధ్యతాయుతంగా పనిచేసి భూసమస్యల పరిష్కారానికి కషిచేయాలని పిలుపునిచ్చారు. డిఆర్‌వో ఉదయభాస్కర్‌రావు, జిల్లా భూసర్వే రికార్డుల ఎడి వై.నాగశేఖర్, కావలి ఆర్డీవో వంశీకష్ణ, ఆత్మకూరు ఆర్డీవో పావని, తహాశీల్దార్లు, సర్వేయర్లు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జాయింట్ కలెక్టర్ కార్తీక్

ఆకట్టుకున్న 'సింహపురి' పుస్తక మహోత్సవం

▶ 5లో

ఎర్రజెండా పండుగ.. జనం 'గుండెల' నిండుగా..

▶ 8లో

సమీక్షకు హాజరైన కళాకారులు

మార్చి 8న మెగా లోక్ అదాలత్

నెల్లూరు : మార్చి 8 న జాతీయ మెగా లోక్ అదాలత్ లో ఎక్కువ కేసులు రాజీ అయ్యేలా చర్యలు తీసుకోవాలని ఎస్పి జి.కృష్ణకాంత్ సిబ్బందికి సూచించారు. గురువారం ఉమేష్ చంద్ర కాన్ఫరెన్స్ హాలునకు వచ్చిన జిల్లా పోలీసు అధికారులతో జూమ్ వీడియో కాన్ఫరెన్స్ (వర్చువల్) ద్వారా నెలవారీ నేర సమీక్ష నిర్వహించారు. ఆయన పలు కేసుల గురించి సర్కిల్ వారీగా అధికారులతో సమీక్ష నిర్వహిం చారు. యస్.పి.(అడ్మిన్) సిహెచ్ .సౌజన్య , లీగల్ అడ్వైజర్ శ్రీనివాసులు రెడ్డి ,ఎస్‌బి, టౌన్, రూరల్, కావలి, ఆత్మకూరు, కందుకూరు, డిటిసి ఏఆర్‌లు ఉన్నారు.

హత్యకేసులో ఇద్దరికి జీవిత ఖైదు

ఒక్కొక్కరికి రూ. 3వేలు జరిమానా..

ప్రజాశక్తి-నెల్లూరు

వేదాయపాలెం పరిధిలో జరిగిన హత్య కేసులో నిందితులైన మొగల్ అక్బర్, సయ్యద్ జావీద్ అను ఇద్దరు రౌడీ షీటర్ లకు జీవిత ఖైదు, ఒక్కొక్కరికి 3000/- జరిమానా ను ఖరారు చేస్తూ కోర్టు తీర్పునిచ్చింది.

నగరంలోని విక్రం నగర్ నకు చెందిన మల్లిరెడ్డి. శీనివాసులు రెడ్డి అతని కుమారుడు అయిన రవీంద్రనాథ్ రెడ్డి, విజయవాడ నుంచి 07.12.2020న అర్ధరాత్రి కరెంట్ ఆఫీసు వద్ద బస్సు దిగి నడిచి వెళ్తుండగా రౌడీ షీట్ ఉన్న ఇద్దరు వ్యక్తులు ఫోన్ దొంగతనం చేయుటకు ప్రయత్నించారు. రవీంద్రనాథ్ నిరాకరించాడు. దీంతో ఈ సందర్భంగా చాకుతో రవీంధ్రనాద్‌ను హత్య చేయగా నిందితులపై వేదాయపాలెం స్టేషన్‌లో కేసు నమోదైంది. తగిన సాక్ష్యాలను పొందుపరచడం, ప్రాసిక్యూషన్ వారు నేరం రుజువుచేయడంతో గురువారం మూడో అదనపు జిల్లా కోర్టు వారు ఇద్దరు రౌడీ షీటర్లకు జీవిత ఖైదు, ఒక్కొక్కరికి 3000/- జరిమానా విధిస్తూ తీర్పును వెల్లడించారు. ఈ కేసును అప్పటి సిఐ పి.రామకష్ణ దర్యాప్తు చేసి చార్జ్ షీట్ దాఖలు చేశారు. సదరు కేసును జిల్లా కోర్టు జడ్జి ఎల్. తేజోవతి విచారణ పూర్తి చేసి నేడు ఇద్దరు నిందితులకు జీవిత ఖైదు, ఒక్కొక్కరికి 3000/- జరిమానా విధించారు. ఈ కేసును వాదించడంలో ప్రతిభ కనపరిచిన స్పెషల్ పిపి. కె. రమేష్ రెడ్డి ని, కేసు విచారణ, సాక్ష్యాలు పొందుబరచడంలో ప్రతిభ కనపరిచిన విచారణ అధికారి అప్పటి వేదాయపాలెం సిఐ పి. రామకష్ణను పోలీస్ శాఖ అభినందనలు తెలిపింది.

సిపిఎం' బలమైన శక్తిగా ఎదుగుతోంది..!

మొదటి పేజీ తరువాయి

అమరులై య్యారన్నారు. అలగానుపాడు ప్రాంతానికి చెందిన పుచ్చలపల్లి సుందరయ్య వ్యవసాయ కార్మిక సంఘాన్ని ఏర్పాటు చేసి దక్షిణ భారత దేశంలో కమ్యూనిస్టు ఉద్యమాన్ని నిర్మించిన మహెూన్నతమైన పోరాట యోధుడన్నాడు. జిల్లాలో కమ్యూనిస్టు ఉద్యమాన్ని నిర్మించిన జక్కా వెంకయ్య,అనేక మంది నగరంలో మాలకొండారెడ్డి, మన్సూర్‌భాయ్, కూలీ పోరాటాలకు నిలయమైన దామరమడుగు ప్రాంతానికి చెందిన అంకులయ్య, యల్లాయపాళెం భూపోరాటానికి శ్రీకారం చుట్టి పోలీసు కాల్పుల్లో మృతి చెందిన గాలంకి తిరుపాలు, యాదగిరి, చలపతి , చెంచయ్య ఇలా అనేక మంది అమరవీరులు అనేక మంది త్యాగ ఫలితమే కమ్యూనిస్టు ఉద్యమానికి ముందుకు తీసుకుపోయేందుకు దోహదపడిందన్నారు. సమావేశంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు డి.రమాదేవి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.మెహన్‌రావు,మాదాల వెంకటేశ్వర్లు, కె.అజయ్‌కుమార్, ఎం.పుల్లయ్య, షేక్ రెహనాబేగం, సిపిఎం సీనియర్ నాయకులు చంద్రా రాజగోపాల్ తదితరులు పాల్గొన్నారు

రైతులకు సూచనలు

ప్రజాశక్తి -గుడ్లూరు రూరల్

మండలంలోని చేవూరు రైతు సేవా కేంద్రం పరిధిలోని గ్రామాల్లో మండల వ్యవసాయ అధికారి బి. రవికుమార్ అధ్యక్షతన పొలం బడి కార్యక్రమాన్ని గురు వారం నిర్వహించారు. రవికుమార్ రైతులకు పలు సూచనలు చేశారు.

వలేటివారిపాలెంలో..

ఉచిత పశువైద్య శిబిరాలు

ప్రజాశక్తి - వలేటివారిపాలెం :పశువుల ఆరోగ్యం కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉచిత పశు ఆరోగ్య శిబిరాలు గురువారంతో ముగిశాయి. పోకూరు పశువైద్యాధికారి డాక్టర్ పులి వంశీ ఆధ్వర్యంలో మండలంలోని కలవళ్ల గ్రామంలో నిర్వహించిన పశు ఆరోగ్య శిబిరంకు విశేష స్పందన లభించింది. ఈనెల 20వ తేదీ నుండి నిర్వహించిన పశు ఆరోగ్య శిబిరాలు 10 రోజులపాటు మండలంలోని వివిధ గ్రామాల్లో నిర్వహిం చారు. కలవళ్ల లో నిర్వహించిన శిబిరంలో గొర్రెలు, గేదెలు, దూడలకు డీ వార్మింగ్, బొబ్బ వ్యాధి టీకాలు వేశారు. ప్రభుత్వ పథకాలను పశుపోషకులు సద్వినియోగం చేసుకోవాలని చేసుకోవాలని డాక్టర్ వంశీ సూచించారు.

ప్రజాశక్తి -కందుకూరు : మండలంలోని పలుకూరు, కంచరగుంట గ్రామాల్లో గురువారం ఉచిత పశు ఆరోగ్య శిబిరాలు నిర్వహించారు. . సహాయ సంచాలకులు డాక్టర్ జె. చంద్రమోహన్ మండలం లో అన్నీ గ్రామ పంచాయితీ లలో గొర్రెలు, మేకలకు నట్టల నివారణ మందులు సన్న జీవాల రైతులకు అందజేశారు. మండల పశు వైద్యులు డాక్టర్ యస్.సుధాకర్ గేదలను పరీక్షించి తగిన మందులు అందజేశారు పశు వైద్య సిబ్బంది ఎస్‌కె .వెంకటేశ్వర్లు, జి. విజయ్ సాగర్, పశు వైద్య సహాయకులు చైతన్య,భరత్,సుహాస్,శోభన్ బాబు ,వేణు, లోకేష్ ,పలుకూరు గ్రామ రైతులు నార్నె. రోశయ్య,కొండూరి. వెంకటేశ్వరరెడ్డి ఉన్నారు.

కదిలింది.. కదిలింది.. ఎర్రసైన్యం..!

సిపిఎం మహాసభల జయప్రదం కోరుతూ బైక్ ర్యాలీ చేపట్టిన నాయకులు

ప్రజాశక్తి-నెల్లూరు

నెల్లూరు నగరంలో ఫిబ్రవరి 1,2,3 తేదీల్లో అనిల్ గార్డెన్స్ (సీతారాం ఏచూరి)నగర్‌లో జరగనున్న సిపిఎం రాష్ట్ర 27 మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ 53,54 డివిజన్ల సిపిఎం కమిటీ ఆధ్వర్యంలో ఆయా డివిజన్ ప్రాంతాల్లో సిపిఎం శ్రేణులు బైక్ ర్యాలీని నిర్వహించారు. గురువారం నిర్వహించిన ఈ ర్యాలీ జనార్ధన్‌రెడ్డి కాలనీ, మసీదు సెంటర్ ప్రాంతాల్లో మొదలు పెట్టి లక్ష్మిపార్వతి నగర్, బర్మాశాల్‌గుంట, టిడ్కో అపార్టుమెంట్స్, భగత్‌సింగ్ కాలనీ, వెంకటేశ్వరపురం, వాటర్ ట్యాంకు ఏరియా, ఇస్లాంపేట, గాంధీగిరిజన కాలనీ తదితర ప్రాంతాల్లో నిర్వహించారు.ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జి.నాగేశ్వరరావు మాట్లాడుతూ మూడు రోజుల పాటు నగరంలో జరగనున్న మహాసభలకు జాతీయ స్థాయి నాయకులు హాజరు కానున్నట్లు తెలిపారు. రెండు రోజుల పాటు ప్రతినిధి వర్గం సుదీర్ఘమైన చర్యలు నిర్వహించి ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎదుర్కొనేందుకు నిర్వహించాల్సిన పోరాటాలు, చేపట్టాల్సిన ఉద్యమాలతోపాటు భవిష్యత్తు కర్తవ్యాలను రూపొందించు కుంటామన్నారు. చివరి రోజు నగరంలో భారీ ప్రదర్శన నిర్వహిస్తామన్నారు. అనంతరం వి.ఆర్.సి క్రీడా మైదానంలో నిర్వహించే భారీ బహిరంగ సభ నిర్వహిస్తామన్నారు. ఈ మహాసభకు జాతీయ స్థాయి నాయకులు హాజరై తమ సందేశాలను అందజేస్తారన్నారు.ఈ ప్రాంత ప్రజలు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు.

కార్యక్రమంలో శాఖ కార్యదర్శులు షేక్ జాఫర్, జి.శ్రీనివాసులరెడ్డి, షేక్ కరీముల్లా, సిపిఎం నాయకులు బయ్యప్పరెడ్డి, నక్క వెంకటేశ్వర్లు, బాబన్న, సమీవుల్లా, అల్లాభక్షు, మూలే శ్రీనివాసులు, షేక్ రసూల్, తదితరులు పాల్గొన్నారు.

మహాసభల విజయవంతానికి వెంకటేశ్వరపురం ప్రాంతంలో బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న సిపిఎం నాయకులు, కార్యకర్తలు

పరిశుభ్రతకు ప్రాధాన్యత

ప్రజాశక్తి-కందుకూరు

పట్టణ ప్రజలకు పరిశుభ్రతకు, పట్టణంలో నీటి కాలుష్యం నివారించి ప్రజలకు ఆరోగ్యకరమైన వాతావరణం అందించడటమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు పేర్కొన్నారు. పురపాలక సంఘం పరిధిలో 19.40 కోట్ల స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ నిధులతో మురుగు నీటిని శుద్ధి చేసే 9.6 ఎంయల్‌డి సామర్థ్యంతో నూతనంగా నిర్మిస్తున్న శుద్ధి కర్మాగార కేంద్రానికి గురువారం ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు శంకుస్థాపన చేశారు. ఇంటూరి మాట్లాడుతూ పట్టణాలను పరిశుభ్రంగా ఉంచేందుకు కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రభుత్వం దీటైన చర్యలు చేపట్టిందని దానిలో భాగంగానే మురుగునీటి శుద్ధి కేంద్రం కర్మాగారాలను ఏర్పాటు చేస్తుందని తెలిపారు.మున్సిపల్ కమిషనర్ కే అనూష, మున్సిపల్ డి.ఈ గణపతి, పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, చిలకపాటి మధుబాబు, షేక్ రఫీ, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ ఉప్పుటూరి శ్రీనివాసరావు, వడ్డేవల్లి వెంకట్రావు, దివి మాధవరావు ఉన్నారు.

శిలాఫలకాన్ని అవిష్కరిస్తున్న ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు

సమస్యలను పరిష్కరించండి..

ప్రజాశక్తి - వలేటివారిపాలెం :మండలంలోని పోలేనిపాలెంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావును సిపిఎం మండల శాఖ కార్యదర్శి మాదాల రమణయ్య కోరారు. మండలంలోని కొండసముద్రం గ్రామానికి ఓ ప్రయివేటు కార్యక్రమం నిమిత్తం వచ్చిన ఎంఎల్‌కు మాదాల రమణయ్య కలిసి పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని కోరారు.

చిన్నారి వైద్యానికి చేయూత

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు వాసవి క్లబ్ లెజెండ్స్, వనిత క్లబ్‌ల ఆద్వర్యంలో గురువారం సుందరయ్య నగర్‌లో కీళ్ల నొప్పుల వ్యాధితో బాధపడుతున్న చిన్నారికి చిరుమామిళ్ల రామారావు కుమారుడు రాజా శబరినాథ్ సహకారంతో ఒక నెలకు సరిపడా మందులకు ఆర్థిక సాయం అందజేశారు. ఆల్ ఇండియా వాసవి సత్ర సముదాయాల మీడియా చైర్మన్ డాక్టర్ చక్కా వెంకట కేశవరావు మాట్లాడారు. వాసవి క్లబ్ లెజెండ్స్ ప్రెసిడెంట్ చీదెళ్ళకష్ణ, రీజియన్ చైర్మన్ కోట వెంకటేశ్వర్లు, చిరుమావిళ్ల రాజా శబరినాథ్,శ్రీరామ సాయిబాబా వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు డాక్టర్ రవ్వా శ్రీనివాసులు ఉన్నారు.

సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలి

ప్రజాశక్తి - వలేటివారిపాలెం

అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసి ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు సూచించారు. వలేటివారి పాలెం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి పొనుగోటి మౌనిక అధ్యక్షతన గురువారం సర్వసభ్య సమావేశం జరిగింది. ఆ సమావేశానికి ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కూటమి ప్రభుత్వ అధికారం లోకి వచ్చిన 8 నెలల కాలంలో పంచాయతీరాజ్ వ్యవస్థను పటిష్ఠం చేసినట్లు తెలి పారు. జెడ్‌పిటిసి ఇంటూరి భారతి, ఎంపిడిఒనరేంద్రదేవ్, డిప్యూటీ తహసీల్దార్ నాయబ్రసూల్ ఎంపీటీసీలు చింతలపూడి రవీంద్ర, చౌడబోయిన యానాది వడ్లమూడి జయమ్మ, సర్పంచ్లు వీరపని సతీష్, అనుమోల అమరేశ్వరి నవ్యులూరి రాజారమేష్ ఉన్నారు.

మాట్లాడుతున్న ఎంఎల్ఎ ఇంటూరి

ఘనంగా 'పిడికిటి' జన్మదిన వేడుకలు

అభిమానుల మధ్య కేక్ కట్ చేస్తున్న పిడికిటి వెంకటేశ్వర్లు

ప్రజాశక్తి-కందుకూరు

పట్టణ టిడిపి మాజీ అధ్యక్షులు, సూర్య బార్ అండ్ రెస్టారెంట్ అదినేత పిడికిటి వెంకటేశ్వర్లు జన్మదిన వేడుకలు గురువారం జరిగాయి. పట్టణంలోని సూర్య బార్ అండ్ రెస్టారెంట్లో పిడికిట వెంకటేశ్వర్లు అభిమానులు, టిడిపి నాయకులు,కార్యకర్తలు, రెస్టారెంట్ సిబ్బంది ఆధ్వర్యంలో కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. పిడికిటి అభిమానులు, టిడిపి నాయకులు ,కార్యకర్తలు గురువారం ఆయన నివాసానికి చేరుకుని కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. వెంకటే శ్వర్లు పుట్టినరోజు సందర్భంగా కోవూరు రోడ్డులోని దివ్యాంగుల పాఠశాలలో మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేశారు. అన్న క్యాంటేన్‌లో గురువారం మొత్తం ఫ్రీగా టోకన్లు అందజేశారు.

పిడికిటి వెంకటేశ్వర్లు జన్మదిన వేడుకలు ఒకవైపు జరుగు తుండగా కందుకూరు పట్టణంలోని బండ పాలెంకు చెందిన టిడిపి కార్యకర్త జంగాలమల్లి శ్రీన ు(కావలి) గురువారం గుండె పోటుతో మరణించాడు. ఈ విషయం పిడికిటి వెంకటేశ్వర్లు దష్టికి తీసు కొచ్చారు. దహన సంస్కారాలకు ఆర్థిక స్తోమత లేని పరిస్థితుల్లో కుటుంబం ఉన్నట్లు సమాచారం ఇచ్చారు. దీంతో వెంకటేశ్వర్లు బండ పాలెం వెళ్లి శ్రీను మృతదేహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. అంత్యక్రియలకు రూ. 15 వేలు అందజేశారు.వెంకటేశ్వర్లు జన్మదిన వేడుకల్లో టిడిపి నాయకులు మహర్షి శ్రీను, చదలవాడ కొండయ్య, చిలకపాటి మధుబాబు, బెజవాడ ప్రసాదు, ముచ్చు శ్రీనివాసరావు ఉన్నారు.

టిడిపి కార్యకర్త శ్రీను(కావలి) మృతదేహానికి నివాళులర్పిస్తున్న పిడికిటి

డంపింగ్ యార్డు షెడ్డు పరిశీలన

ప్రజాశక్తి - లింగసముద్రం :

మండలంలోని చిన్నపవనిలోని డంపింగ్ యార్డ్ ను మరమ్మతులు చేపట్టి వినియోగంలోకి తీసు కురావాలని ఎంపిడిఒ కట్ట శ్రీనివాసులు చెప్పారు. గురువారం ఆయన గ్రామంలోని డంపింగ్ యార్డ్ షెడ్డును పరిశీలించారు. జంగిల్ తొలగించేలా చర్యలు తీసుకోవాలని పంచా యతీ కార్యదర్శిని ఆదేశించారు. టిడిపి నాయకులు సోంపల్లి మనోహర్,పంచాయతీ కార్యదర్శి రషీద్ ఉన్నారు.

డంపింగ్ యార్డు షెడ్డును పరిశీలిస్తున్న ఎంపిడిఒ

సతీష్ థావన్ స్పేస్ సెంటర్‌కు అభినందనలు

ప్రజాశక్తి-కోవూరు

శ్రీహరికోట లోని సతీష్ థావన్ అంతరిక్ష కేంద్రం నుంచి గురువారం ప్రయోగించిన 100వ ప్రయోగం పూర్తిస్థాయిలో విజయవంతమైంది. ఈ మేరకు కోవూరులోని పచ్చిపాల రామనాథమ్మ జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు 100 ఆకారంలో ఏర్పాటై సతీష్ థావన్ స్పేస్ సెంటర్ వారికి హృదయ పూర్వకంగా అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రాధానో పాధ్యాయురాలు ఝాన్సీ రాణి మాట్లాడుతూ ఇప్పటివరకు జరిగిన 100 ప్రయోగాలు పూర్తిస్థాయిలో విజయవంతం కావడం భారతదేశ కీర్తి ప్రతిష్టలు మారుమోగా యన్నారు. అప్రతిహ విజయాలా షార్ సతీష్ ధ్రూవన్ సెంటర్ ప్రపంచంలోనే ఒక మంచి ఉత్తమ అంతరిక్ష కేంద్రంగా రూపొందించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్ దేవిక, పీఈటీ వెంకట సుబ్బమ్మ, కరిమున్నీసా, గీతామాధురి, తదితరులు పాల్గొన్నారు.

పరిశీలిస్తున్న దృశ్యం

బ్రిడ్జి పనులు పరిశీలన

ప్రజాశక్తి-కావలి.

పట్టణం లోని ఉదయగిరి బ్రిడ్జి పై జరుగుతున్న పనులను కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి గురువారం పరిశీలించారు. జరుగు తున్న పనుల తీరును అడిగి తెలుసు కున్నారు. వాహనదారులకు ఇబ్బందులు తలెత్తకుండా నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ త్వరితగతిన పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. బ్రిడ్జికి శాశ్వత ప్రాతిపదికన నిర్మాణ పనులు చేయిస్తున్న ఎమ్మెల్యే ను వాహనదారులు అభినందించారు.

ఒరిజినల్ చెక్కు బుక్స్ పోయినవి

గుండ్ర చరిత, భర్త జి.లక్ష్మి రెడ్డి, ప్లాటు నెం.302, గాయత్రి గ్రాండి ఇయర్ అపార్ట్‌మెంటు, హైవే రోడ్డు, చిల్డ్రన్స్ పార్క్ రోడ్డు, జగదీష్ నగర్, 7వ వీధి, నెల్లూరు నేను **తే02-01-2025**దిన నా పేరు మీద ఉన్న స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా, రామమూర్తి నగర్ బ్రాంచ్, నెల్లూరు **A/c.No. 62033827088** సంబంధించిన ఒరిజినల్ చెక్‌బుక్‌లు నా ఇంటి వద్ద నుండి ఆదిత్య నగర్‌కు తీసుకొని పోవుచుండగా మార్గమధ్యలో జారిపడిపోయినవి. ఎవ్వరైనా ఈ చెక్‌బుక్‌లుపై ఎటువంటి లావా దేవీలు జరిపిన యెడల చట్టపరమైన చర్యలు తీసుకొనబడును.

గుండ్ర చరిత
సెల్: **9849024729**

PASSPORT LOST

I, **VENGAMSETTY TARUN SIVA,** S/o **BALA KOTAIAH VENGAMSETTY,** residing at Budamagunta Village, Beside Masjid, Kavali, SPSR Nellore Dt.A.P., India affirm that my Original Passport bearing No.**R3012475** issued at Vijayawada on 18-08-2017 was lost by me on the way,while I was obtaining Xerox at Trunk Road, Nellore on dt. 28-12-2024.

Finder Please inform at the above address

మహాత్ముని అడుగుజాడల్లో పయనించాలి

ప్రజాశక్తి-కోవూరు

మండలంలోని పడుగుపాడు పంచాయతీ నేతాజీనగర్లో ఉన్న వైకే ఆర్అండ్‌కె ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం పూజ్య బాపూజీ 77వ వర్ధంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళు లర్పించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సీపీ లక్ష్మీప్రసూన మాట్లా డుతూ నేటి యువత ఆ మహనీయుడు చూపిన బాటలో పయనించాలన్నారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కావలి

అహింసే అత్యున్నత కర్తవ్యం, మనం దాన్ని పూర్తి స్థాయిలో సాధన చేయలేకపోయినా, దాని గొప్పతనాన్ని అర్థంచేసుకోవడానికి ప్రయత్నించాలని, మానవతా దక్పథంతో హింసామార్గం నుంచి సాధ్యమైనంత వరకూ దూరంగా ఉండాలని, రెడ్ క్రాస్. ప్రాంగణం లోని ఆ మహనీయుని విగ్రహానికి నివాళులు అర్పించారు. ఈ సంద ర్భంగా రవిప్రకాష్ మాట్లాడారు.

మహాత్మా గాంధీ వర్ధంతిని పురస్కరించుకొని గురువారం కావలి ఎం ఎల్ ఏ దగుమాటి వెంకట కష్ణా రెడ్డి కావలిలో గాంధీజీకి ఘనంగా నివాళులు అర్పించారు.కావలి మాగుంట పార్వతమ్మ రోడ్డులోని మహాత్మా

కావలిలో గాంధీ విగ్రహానికి పూలమాలేస్తున్న నాయకులు

గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. మహాత్మాగాంధీ సేవలు అనిర్వచనీయమని ఆయన కొనియాడారు.

కావలి నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇ మరియు మాజీ శాసనసభ్యులు శ్రీ రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి గారి ఆదేశాల మేరకు వారి నివాసం వద్ద ఉన్న వైఎస్ఆర్సిపి క్యాంపు కార్యాలయం నందు గురువారం గాంధీజీ వర్ధంతిని ఘనంగా జరిపారు. సందర్భంగా గాంధీజి చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు కనమర్లపూడి వెంకట నారాయణ, జంపాని రాఘ వులు,అక్కి లిగుంట మాల్యాద్రి, కష్ణారెడ్డి,కలికి శ్రీనివాసులు రెడ్డి, తోట శ్రీహరి, పరుసు మాల్యాద్రి,వేమిరెడ్డి విజయ కుమార్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

దేశంలో మతోన్మాదం పెరిగి పోతోందని, దేశంలో నలుమూ లలమతోన్మాద శక్తులు పెరిగి పోయి, దేశ సమైక్యత ను దెబ్బతీ స్తున్నా యని,వాటిని సమూలంగా నివారించాలని సిపిఎం సీనియర్ నాయ కులు తాళ్లూరు మాల్యాద్రి పేర్కొన్నారు. గురువారం గాంధీజీ వర్ధంతి సందర్భంగా స్థానిక కోర్టు సెంటర్ లో ఉన్న గాంధీజీ విగ్రహానికి సిపిఎం ఆధ్వర్యంలో పూల మాల వేశారు. ఘన నివాళులు అర్పించారు. కార్యక్రమంలో సిపిఎం కార్యకర్తలు కె. జాన్, మారుపూడి రాధాకృష్ణయ్య, జలదంకి మాల్యాద్రి, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-నెల్లూరు

కొండాయపాళెం లోని నగర పాలక ప్రాథమిక పాఠశాల లో ఘనంగా జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతిని పురస్కరించుకుని ఆయన చిత్ర పటానికి విద్యార్థులు, ఉపాధ్యాయులు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎం.భాస్కర్ రావు మాట్లాడుతూ భారతదేశ జాతిపిత, స్వాతంత్ర్య సమర యోధులు. ఆంగ్లేయుల పాలననుండి భారతదేశానికి స్వాతంత్ర్యం సాధించిన నాయకులలో అగ్రగణ్యుడు. ప్రజలు అతన్ని మహాత్ముడని, జాతిపిత అని గౌరవిస్తారన్నారు. కార్యక్రమ ంలో ఉపాధ్యాయులు హరీష్, సోమేశ్వర రావు విద్యార్థులు పాల్గొన్నారు

చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి

ప్రజాశక్తి-కావలి

విద్యార్థులు తమ భవిష్యత్తును తామే తీర్చి దిద్దుకోవాలని కావలి ఎంఎల్ఎ కావ్య క్రిష్ణారెడ్డి పేర్కొన్నారు. గురువారం కావలి శ్రీచైతన్య జూనియర్ కాలేజీ 23 వ వార్షికోత్సవ సభ స్థానిక దొడ్ల మనోహర్ రెడ్డి, నారాయణ కళ్యాణమండపంలో కళాశాల ప్రిన్సిపల్ టివి.లుకోధర్ అధ్య క్షతన ఘనంగా నిర్వహించారు.ఈ సభలో ఎంఎల్ఎ ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. తల్లి దండ్రులు పిల్లలను కని, అపురూపంగా పెంచి, విద్యా బుద్దులు నేర్పించాలని విద్యాలయాల్లో చేర్పిస్తార న్నారు. ఇంటర్మీడియేట్‌లో చదివే పిల్లలు బాగుపడాలని కోరారు. విద్యార్థ లుఈ వయసులో చెడు వ్యాసనాలకు బానిసలు కాకుండా తమ జీవితాలను క్రమశిక్షణతో నడుపుకోవాలన్నారు. ఇంటర్, డిగ్రీ పూర్తయ్యేవరకు విద్యార్థులకు పరీక్షాకాల మన్నారు.ఈవయసులో బాగాచదువుకుని, ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నారు.గత 23 సంవత్సరాలుగా కావలి శ్రీ చైతన్య కళాశాలను 12మంది డైరెక్టర్లు నడుపుతూ విద్యార్థులను విజ్ఞానఖనులుగా తీర్చి

బహుమతి అందజేస్తున్న ఎంఎల్ఎ కృష్ణారెడ్డి

దిద్దుతున్నారని తెలిపారు. స్టేట్ ర్యాంకులు ఈ కాలేజీ విద్యార్థులు తెచ్చుకుంటున్నారని హర్షం వ్యక్తం చేశారు. ఈ సంవత్సరం చైతన్య విద్యార్థికి 698/700 మార్కులు వచ్చి, స్టేట్ ఫస్ట్ ర్యాంక్ తెచ్చికున్నాడని తెలిపారు. అందుకు కళాశాల యజమాన్యం ను అయన అభినందించారు.విద్యార్థులు ఒడిదుడుకులు, ఇబ్బందులు, వంటి కష్టాలను ఎదుర్కొని, ఉత్తమ విద్యార్థులుగా తయారై, మంచి మిత్రులతో సత్సంఘం చేసి, ఉత్తమపౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు. అనంతరం కళాశాలలో ఉత్తమ ప్రతిభ చూపించిన విద్యార్థులకు నగదు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో శ్రీ చైతన్య డిగ్రీ కళాశాల కరెస్పాండెంట్ డాక్టర్ బెజవాడ రవి కుమార్, శ్రీచైతన్యజూనియర్ కళాశాల కరస్పాండెంట్ శ్రీకర్ల వెంకయ్య, డైరెక్టర్లు మట్టా కొండయ్య, ఎన్. మధుసూదనరావు, పి.జానకిరామ్, పి.వి.ఎస్.ప్రసాద్, వి.మల్లికార్జున రావు, వి. శివరామిరెడ్డి, ప్రకాశం, ఎన్. సత్య ప్రసాద్, అనంతరం జబర్దస్త్ కళాకారులు వినోదిని, అప్పారావు, నవీన్‌లు తమ హాస్య భరిత కామెడీని ప్రదర్శించారు. చివరిగా విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొన్నారు.

సమావేశాలకు హాజరు తప్పనిసరి

ప్రజాశక్తి-కోవూరు

ప్రభుత్వ పాఠశాలల్లో జరిగే విద్యాకమిటీ సమావేశాలకు తల్లిదండ్రులు తప్పనిసరిగా హాజరు కావాలని అమరావతి నుంచి మధ్యాహ్న భోజన పరిశీలనకు వచ్చిన ఎ య్య తెలిపారు. కోవూరులోని శాంతినగర్ లో ఉన్న ఎంటీవీడీఎం ప్రాథమికోన్నత పాఠశాలలో గురువారం పాఠశాల విద్యాకమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటు వేశాలకు తల్లిగానీ, తండ్రిగానీ ఎవరో ఒకరు

మాట్లాడుతున్న ఉపాధ్యాయులు

హాజరైతే తమ బిడ్డ పాఠశాలలో ఏ విధంగా చదువుతున్నాడు.. బోధన ఎలా ఉంది.. ఏమైనా సమస్యలు ఉంటే తెలుసుకోవడానికి అవకాశం ఉంటుందన్నా పాఠశాలలో విద్యార్థు లకు అవసరమైన మౌలిక సదుపాయాలు ఉన్నాయా.. వాటికి సంబంధించి ఏమైనా సమస్యలు ఉంటే ప్రధానోపాధ్యాయులతో నేరుగా ప్రశ్నించే అవకాశం ఉంటుందన్నారు. అదేవి భోజన పథకం తీరుతెన్నులు కూడా వారు ఎప్పుడైనా వచ్చి పరిశీలన చేయాలని సూచించారు. ఈ సమావేశంలో కాంప్లెక్స్ ప్రధానోపా ధ్యాయురాలు ఝాన్సీ రాణి, విజయవాడ నుంచి వచ్చిన సోషల్ ఆడి ఆర్పీలు వి. కృష్ణప్ప, టి. చెన్నకేశవులు, ఉపాధ్యాయులు ఉన్నారు.

శిబిరం నిర్వహిస్తున్న దృశ్యం

ఉచిత పశు ఆరోగ్య శిబిరం

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

మండలంలోని కొత్త కోడూరు పంచాయతీ కొత్త పట్టపు పాలెం గ్రామంలో గురువారం జిల్లా పశు గణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఉచిత పశు ఆరోగ్య శి బిరం జరిగింది. ఈ సందర్భంగా ప్రదర్శిం చిన లేగ దూడల అందాల పోటీలు అందరిని ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఆరోగ్య శిబిరం, లేగ దూడల అందాల పోటీలు, అ వగాహన సదస్సు కోడూరు పశువుల ఆసుపత్రి డాక్టర్ నరేష్ ఆధ్వర్యంలో జరిగాయి. ఈ శిబిరానికి కోవూరు డిఎల్డి ఏ ఈఓ డాక్టర్ శ్రీనివాసులు, నెల్లూ రు డివిజనల్ డిడి డాక్టర్ నాగమ ణి,ఇందుకూరుపేట ప్రాంతీయ పశు వైద్యశాల ఏడి డాక్టర్ బి. మురళి కృష్ణ, డాక్టర్ కిషోర్ ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు. శిబిర ంలో కొత్తపు పట్టపాలెం, సమీ ప గ్రామంలోని 60 మంది రైతులు పాల్గొని తమ పశువులకు 62 ఎదకు రాని పశు వులకు చికిత్సలు, 34 గర్భకోశా వ్యాధులు చికిత్సలు, 118 లేగ దూడలకు 87 పెద్ద పశువులకు నట్టల నివారణ మందులు తాగించారు.ఇందుకూరు పేట ఎడి మురళీకృష్ణ మాట్లాడు తూ రైతులు తమ పశువులను సకా లంలో ఎదకు వచ్చేటట్లు చేసుకోవా ల్సిందిగా తెలిపా రు.

సబ్సిడీ రుణాలకు దరఖాస్తులు చేసుకోండి

ప్రజాశక్తి-విడవలూరు

మండల పరిధిలోని అన్ని గ్రామ పంచాయతీలలోని నిరుద్యోగ యువత సబ్సిడీ రుణాల కోసం దరఖాస్తులు చేసుకోవాలని ఎంపీడీఓ నగేష్ కుమారి ఒక ప్రకటనలో తెలిపారు.ఓబి ఎంఎంఎస్ అప్లికేషన్లు ఆన్లైన్లో జనవరి 30నుంచి ఫిబ్రవరి 7వ తేదీ వరకు నమోదు చేసుకోవాలని తెలిపారు వివిధ కార్పొరేషన్ల ద్వారా నిరుద్యోగ యువతీ యువకులు సబ్సిడీ రుణాలు మంజూరు చేయ నున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని మండలం లోని నిరుద్యోగ యువత సద్వినియోగ పరుచు కోవాలని తెలిపారు. పూర్తి వివరాలు ఎంపీడీఓ కార్యాలయంలో సంప్రదించాలని తెలిపారు.

గేట్ మీటింగ్

ప్రజాశక్తి- ఉలవపాడు

సిపిఎం 27వ రాష్ట్ర మహాసభల సందర్భంగా ఫిబ్రవరి మూడు నెల్లూరులో జరిగే సిపిఎం బహిరంగ సభకు మండలంలోని కరేడు ర్యాంపు వద్ద గల పొగాకు త్రేసింగ్ ఫ్యాక్టరీలో కార్మికులతో గేటు మీటింగ్ నిర్వహించారు. ఈ గేట్ మీటింగ్లో సిపిఎం నాయకులు పాల్గొని పి టి పి ఫ్యాక్టరీ నుండి కార్మికులు అందరూ తరలిరావాలని కార్మికుల ఉద్దేశించి ఆ యూనియన్ గౌరవా ధ్యక్షులు సిపిఎం ఉలవపాడు ప్రాంతీయ కమిటీ కార్యదర్శి జివిబి కుమార్ పాల్గొని మాట్లాడారు. గత రెండేళ్లకు ఒకసారి జరుగుతుందని మెరుగైన ఒప్పందం కోసం సిఐటియు సిపిఎం 1992లో సంవత్సరంలో యూనియన్ పెట్టిన నుండి కృషి చేస్తున్నారని తెలిపారు. సిపిఎం సిఐటియు రాష్ట్ర నాయకులు అందరూ పాల్గొని ఈ సభకు ఫ్యాక్టరీ నుండి కార్మికులందరూ పాల్గొనాలని కోరారు. సమావేశంలో ఆఫీసర్ బేరర్లు సవరం. శ్రీనివా సులు, ఆర్. సుబ్బరామయ్య, యు. వెంకట సుబ్బయ్య, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు

ప్రభుత్వ కళాశాలల్లో మెరుగైన వసతులు

ప్రజాశక్తి-కందుకూరు

ప్రభుత్వ కళాశాలల్లో కార్పొరేట్ కళాశాలలకు ధీటుగా అన్నివసతులు కల్పిస్తున్నామని, విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు ఆకాంక్షించారు. గురువారం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల 29వ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా .కళాశాల ప్రాంగణంలోని గాంధీజీ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మాట్లాడుతూ గతంలో ఇదే కళాశాలలో తాను చదువుకున్నానని చెప్పడానికి చాలా గర్వంగా ఉందన్నారు. విద్యార్థులు పలు సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించారు. కాలేజీ ప్రిన్సిపాల్ షేక్ నాగూర్ వలి, పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, కందుకూరు మండల పార్టీ అధ్యక్షులు నార్నె రోశయ్య, ముచ్చు శ్రీనివాసరావు, వడ్డెళ్ళ రవిచంద్ర షేక్ రఫీ, కూనం నరేంద్ర, షేక్ సలాం ఉన్నారు.

పాఠశాలలో వసతులు పరిశీలన

ప్రజాశక్తి-ఉదయగిరి

ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో కల్పిస్తున్న వసతులపై సిఆర్‌డిఎ డిఆర్‌పి జి.కళ్యాణ్ గురువారం తనిఖీ చేశారు. అందులో భాగంగా పాఠశాలలో మౌలిక వసతులు, క్రీడా మైదానం, పాఠశాల యాజమాన్య కమిటీల తీరు, డొక్కా సీతమ్మ మధ్యాహ్నం భోజన పథకం అమలు, గతంలో జరిగిన నాడు-నేడు పనులు ఆయన పరిశీలన చేశారు. అనంతరం పాఠశాల పలు అంశాలపై ప్రధాన ఉపాధ్యాయులు బాలకేశవులుని అడిగి తెలుసుకున్నారు. అలాగే ఆయా పాఠశాల వివరాలు సేకరణ చేసి పేరెంట్స్ కమిటీ ద్వారా గ్రామసభ నిర్వహించి నివేదిక అందిస్తామన్నారు.

సైడ్‌కాలువ పనులు ప్రారంభం

ప్రజాశక్తి-ఉదయగిరి

పట్టణంలోని గవర్నమెంట్ హాస్పిటల్ వెనుక వైపు ఉన్న వీధిలో సైడ్‌కాలువ పనులకు సర్పంచ్ పావులూరి సామ్రాజ్యం, ఉపసర్పంచ్ ముర్తుజా హుస్సేన్ గురువారం శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అడిగిన వెంటనే ఎంపి నిధులు కేటాయించారని మండల ప్రజల శ్రేయస్సు అభివృద్ధిపై అడుగులు వేసే మండల అధ్యక్షురాలు మూలే పద్మజ వినయ్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం స్థానిక నాయకులు ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బిట్-1 ఎంపిటిసి గొల్లపల్లి తిరుపతి, ఎంపిటిసి షేక్ పెద్దమస్తానీ, వార్డు మెంబర్లు ఉప్పుటూరు శీను, ఉప్పుటూరి హరి, ఎ.ఎం.రియాజ్, ఎస్దానీ, 4వ వార్డ్ మెంబర్ ఖాదర్ బాషా, 8వ వార్డ్ మెంబర్ జబి, వక్ఫ్‌బోర్డ్ మెంబర్ గడియాల్సి ఎస్దాన్, వైసిపి సీనియర్ నాయకులు అకుల్ రెడ్డి పాల్గొన్నారు.

గాంధీ ఆశ్రమం అభివృద్ధికి కృషి

ప్రజాశక్తి-ఇందుకూరుపేట

పినాకిని సత్యాగ్రహ గాంధీ ఆశ్రమ అభివృద్ధికి తనవంతు కృషి ఉంటుందని, కోవూరు నియోజకవర్గంలో పల్లిపాడు గాంధీ ఆశ్రమం ఉండడం ఎంఎల్ఎగా తాను చేసుకున్న అదృష్టమని ఎంఎల్ఎ వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అన్నారు. గురువారం గాంధీజీ 77వ వర్ధంతి సందర్భంగా ఎంఎల్ఎ ఆశ్రమానికి విచ్చేసి ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సాయిరాం స్కూల్ పిల్లలతో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలను ఎంఎల్ఎ వీక్షించారు. అనంతరం ప్రశాంతిరెడ్డి మాట్లాడుతూ ఎంతోమంది స్వాతంత్ర్య సమరయోధులు నడయాడిన సత్యాగ్రహ గాంధీ ఆశ్రమం పల్లిపాడులో ఉండడం నియోజకవర్గ ప్రజల అందరి అదృష్టమని తెలిపారు. ఆశ్రమాన్ని చైతన్యవంతంగా నడుపుతున్న పాలకులకు ధన్యవాదాలు తెలిపారు. చేతనైనంత సహాయం ఆశ్రమానికి చేస్తానన్నారు. ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి కూడా పల్లిపాడు గ్రామాన్ని ఆశ్రమాన్ని దత్తత తీసుకోవడం జరిగిందని తెలిపారు. అనంతరం రెడ్‌క్రాస్ చైర్మన్ వాకాటి విజయ్‌కుమార్ రెడ్డి మాట్లాడుతూ పిల్లలందరూ గాంధీజీ సూత్రాలను అలవర్చుకోవాలన్నారు. ప్రతిఒక్కరూ మనసుల్లో గాంధీ చిరస్థాయిగా నిలిచిపోతారన్నారు. కార్యక్రమంలో ఆశ్రమం కన్వీనర్ గణేశం కల్పనమ్మ, కోకన్వీనర్ నెల్లూరు రవీందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఎంఎల్ఎ ప్రశాంతిరెడ్డిని సన్మానిస్తున్న దృశ్యం

సదరన్ సర్టిఫికెట్ల సర్వే పూర్తి

ప్రజాశక్తి-మర్రిపాడు

మండలంలో సదరన్ సర్టిఫికెట్ల పరిశీలన సర్వే పూర్తయినట్లు గురువారం మండల వైద్యాధికారి డాక్టర్ గోపీనాథ్ తెలియజేశారు. మండలంలోని 24 గ్రామ పంచాయతీల్లో మంచానికే పరిమితమైన 51మంది రూ.15వేలు తీసుకుంటున్నారన్నారు. సర్వే ప్రక్రియను ఇద్దరు ప్రొఫెసర్లు ఆయా గ్రామ సచివాలయ సిబ్బంది, ఎఎన్ఎంలు ఆధ్వర్యంలో పూర్తయినట్లు ఆయన తెలిపారు.

పొంచి ఉన్న ప్రమాదం..

ప్రజాశక్తి-మర్రిపాడు

మండలంలోని చినమాచనూరు బస్టాండ్ సెంటర్‌లోని షెల్టర్ ఎదుట ఉన్న విద్యుత్ స్థంభంతో ప్రమాదం పొంచి ఉందని గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు. నందవరం క్రాస్‌రోడ్డు నుండి ఉదయగిరి వెళ్లే రహదారి మరమ్మతులు చేస్తూ జెసిబితో పనులు చేస్తుండగా స్థంభం దగ్గర మట్టి తీయడం వల్ల ఒక వైపునకు ఒరిగి కూలేందుకు సిద్ధంగా ఉందని ఆరోపిస్తున్నారు. ఆ రహదారిపై నిత్యం వాహనాలు, గ్రామస్తులు తిరుగుతుండడంతో ఏ క్షణం ఏం జరుగుతుందో అని భయపడుతున్నారు. రోడ్డు కాంట్రాక్టర్‌కు పలుమార్లు చెప్పినా పట్టించుకోలేదని, విద్యుత్ అధికారులకు చెప్పినా చూసిపోయారన్నారు. వెంటనే ఉన్నతాధికారులు స్పందించి ఒరిగిన స్థంభం స్థానంలో మరో విద్యుత్ స్థంభాన్ని ఏర్పాటు చేయాలని కోరారు.

ప్రమాదకరంగా మారిన స్థంభం

2న వైద్య శిబిరం ఏర్పాటు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

జన విజ్ఞాన వేదిక ఆత్మకూరు మండల శాఖ ఆధ్వర్యంలో డాక్టర్ జెట్టి శేషారెడ్డి విజ్ఞాన కేంద్రం వారి సహకారంతో ప్రతిరెండు నెలలకు ఒకసారి నిర్వహించే వైద్య శిబిరం ఫిబ్రవరి 2వ తేదీన మొదటి ఆదివారం ఆత్మకూరు పట్టణంలోని శ్రీ షిరిడి సాయిరాం కళాశాలలో ఉదయం 7 గంటల నుండి నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ వైద్యశిబిరానికి డాక్టర్ రామచంద్రారెడ్డి ప్రజావైద్యశాల నుండి ప్రముఖ వైద్యులు ఎం.వి.రమణయ్య, నెల్లూరు మెడికవర్ హాస్పిటల్ నుండి ప్రముఖ గుండెవ్యాధి నిపుణులు డాక్టర్ జయరామయ్య హాజరవుతారన్నారు. కాబట్టి పట్టణ ప్రజలు గ్రామీణ ప్రాంతాల ప్రజలు పరిసర ప్రాంతాల్లో గల బిపి, సుగర్ వ్యాధులతో బాధపడుతున్న వారు తక్కువ ఖర్చుతో వైద్యం నిర్వహిస్తున్న వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరుతున్నామన్నారు. వైద్యశిబిరానికి హాజరయ్యే పేషెంట్లు పాత మందుల చీటీని (పుస్తకం) తీసుకొని రావాలని కోరుతున్నామన్నారు. సుగర్‌టెస్ట్ మొదటిసారి చేయించుకున్న వారికి రూ.25, ఆహారం తిన్న తర్వాత రెండోసారి కూడా చేయించుకునే వారు మరో రూ.25 చెల్లించాలన్నారు. ఇన్సులీన్ ఒకటికి రూ.80, రెండు నెలలకు అవసరమయ్యే మందులు కేవలం రూ.200 ఈ వైద్యశిబిరంలో ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని పేదప్రజలు ఉపయోగించుకోవాలని కోరుతున్నామన్నారు.

పలుచోట్ల గాంధీజీకి ఘన నివాళులు

కందుకూరులో...

ప్రజాశక్తి-కందుకూరు : గాంధీ వర్ధంతి సందర్భంగా గురువారం నియోజకవర్గ టిడిపి కార్యాలయంలో ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ సత్యాగ్రహమే ఆయుధంగా అహింసా మార్గంలో పోరాడి కోట్లది భారతీయులకు స్వేచ్ఛ స్వాతంత్ర్యం అందించిన మహనీయుడు జాతిపిత అని కొనియాడారు. పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, ఆర్యవైశ్య నాయకులు మురారిశెట్టి సుధీర్, గుర్రం అల్లూరయ్య, చక్క కేశవులు, చీదేళ్ళ వేణు, కాకుమాని ప్రవీణ్, పబ్బిశెట్టి రాజా, కోటా నరసింహం, కోటా కిషోర్ ఉన్నారు.

పెద్దబజారులో...కందుకూరు పెద్ద బజారులో గాంధీ విగ్రహం వద్ద వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. విగ్రహ కమిటీ సభ్యులు పబ్బిశెట్టి వరదరాజ, నల్లమల్లి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో గాంధీ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. వాసవి సత్ర సముదాయాల మీడియా చైర్మన్ చక్కా వెంకట కేశవరావు మాట్లాడారు. ఆర్యవైశ్య నాయకులు కోటా కిషోర్‌బాబు, ఇస్కాల మధు ఉన్నారు.

నేషనల్ హ్యూమన్ రైట్స్ ఆధ్వర్యంలో... గాంధీ వర్ధంతిని పురస్కరించుకుని నేషనల్ హ్యూమన్ రైట్స్ ,సోషల్ జస్టిస్ కమిషన్ (ఢిల్లీ)నెల్లూరు జిల్లా సెక్రటరీ డాక్టర్ రవ్వా శ్రీనివాసులు తహశీల్దార్ ఆఫీసులో గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.వారి సహకారంతో కందుకూరు పట్టణంలోని కేజీబీవీ విద్యాలయం లోని పదవ తరగతి చదువుతున్న విద్యార్థినులకు పరీక్షా సామాగ్రిని అందజేశారు. రవ్వా శ్రీనివాసులు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ఆల్ ఇండియా వాసవి సత్ర సముదాయాల మీడియా చైర్మన్ డాక్టర్ చక్కా వెంకట కేశవరావు, శ్రీరామ సాయిబాబా వెల్ఫేర్ సొసైటీ వైస్ ప్రెసిడెంట్ రవ్వా అరుణ, ప్రిన్సిపల్ స్వాతి ఉన్నారు.

ఆత్మకూరులో..

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ఆత్మకూరు పురపాలక పరిధిలోని యుపిహెచ్‌సిలో గాంధీజీ వర్ధంతి సందర్భంగా జిల్లా మలేరియా అధికారిణి హుస్సేనమ్మ మెడికల్ ఆఫీసర్ షేక్‌అస్మాతో కలిసి ఆయన చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. అనంతరం సిబ్బందితో కలిసి స్పర్శ, కుష్టు వ్యాధి ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా జిల్లా మలేరియా అధికారిణి హుస్సేనమ్మ మాట్లాడుతూ జనవరి 30వ తేదీ నుండి 13వ తేదీ ఫిబ్రవరి వరకు స్పర్శ కుష్టువ్యాధి పక్షోత్సవాలలో భాగంగా ఎఎన్ఎంలు, ఆశావర్కర్లు, మీ ప్రాంతాల్లో అవగాహన సదస్సులు నిర్వహించాలని తెలియజేశారు. అభివృద్ధి చెందుతున్న మనలాంటి దేశాలలో డెంగీ, ఫైలేరియా, లెప్రసీ, మొదలగు వ్యాధులు ఎక్కువగా నమోదవుతున్నాయన్నారు. ముఖ్యంగా ఫైలేరియా వ్యాధి నివారణపై ప్రజలకు అవగాహన కల్పించాలని డ్రైడే - డ్రైడే పాటించాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో ఎంపిహెచ్ఇఒ సుధాకర్, ఎఎన్ఎంలు, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

బిట్రగుంటలో..

ప్రజాశక్తి-బిట్రగుంట : గాంధీజీని ప్రతిఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని ఎంకెఎన్ ఇంగ్లీష్‌మీడియం హైస్కూల్ కరస్పాండెంట్ సాధనాల మనోహర్‌నాయుడు పేర్కొన్నారు. గాంధీజీ వర్ధంతి సందర్భంగా గురువారం అక్కరాజువారి కండ్రికలో ఎంకెఎన్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్‌లో గాంధీజీ చిత్రపటానికి పూలమాల వేసి పాఠశాల కరెస్పాండంట్ సాధనాల మనోహర్ నాయుడు, ఆధ్యాపకులు పి.వేణు, పి.చినబాబు, ఎన్.శ్రీనివాసులు, వినయ కుమారి, లావణ్య, స్వప్న, ఉపాధ్యాయులు ఘనంగా నివాళలర్పించారు. విశ్వనాథరావుపేట పంచాయతీలోని ఎస్ఆర్‌కె ఇంగ్లీష్ మీడియం హైస్కూలులో కరస్పాండెంట్ శ్రీహరిబాబు, ఉపాధ్యాయులు నిర్మల్, విజయ్, అధ్యాపకులు గాంధీజీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. సోమేశ్వరపురం గ్రామంలో ఉన్న చంద్రఇంగ్లీష్ మీడియం హైస్కూల్ పాఠశాల కరస్పాండెంట్ అరుణ, ఉపాధ్యాయులు రామయ్య, ఆధ్యాపకులు గాంధీజీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా గాంధీజీ చేసిన సేవలు అమోహమని, విద్యార్థులకు వివరించారు. కార్యక్రమాల్లో పాఠశాలల ఆధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

లింగసముద్రంలో..

ప్రజాశక్తి-లింగసముద్రం : లింగసముద్రంలోని ఆర్యవైశ్య మండల కమిటీ ఆధ్వర్యంలో మహాత్మ గాంధీజీ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. గురువారం ఆర్య వైశ్య కళ్యాణ మండపంలో కమిటీ సభ్యులు గాంధీజీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు దేవకి సుబ్బారావు, ఉపాధ్యక్షులు వేముల చిన్న మాలకొండయ్య, కోశాధికారి గొల్ల శ్రీనివాసులు, కమిటీ సభ్యులు జలదు హజరత్తయ్య, కొణిజేటి వీరాంజనేయులు, మలిశెట్టి శ్రీనివాసులు, దేవకి బసవరావు, దొరడ్ల చక్రవర్తి, జలదు ఆంజనేయులు పాల్గొన్నారు.

సిపిఎం నాయకుల విస్తృత ప్రచారం

టిపిగూడూరులో మాట్లాడుతున్న మారుబోయిన రాజా

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

ఫిబ్రవరి 1,2,3వ తేదీల్లో నెల్లూరులో జరిగే సిపిఎం 27వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని సిపిఎం కార్యదర్శి మారుబోయిన రాజా పిలుపునిచ్చారు. ఈ మహాసభలను పురస్కరించుకొని గురువారం మండలంలోని నరుకూరు సెంటర్ నుంచి రాజా ఆధ్వర్యంలో నరుకూరు సెంటర్ నుండి బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని సిపిఎం మండల కార్యదర్శి ఈపూరు లక్ష్మయ్య జెండా ఊపి ప్రారంభించారు. నరుకూరు సెంటర్ ఆటో నాయకులు పూలతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోరాటాల పురిటిగడ్డ అయిన టిపిగూడూరు మండలంలో వ్యవసాయ కూలీ పోరాటంలో అమరవీరులైన కొల్లు యాదగిరి, సారాయి ఉద్యమంలో అమరులైన వెలిచెర్ల నారాయణ త్యాగం వృథా కానివ్వమన్నారు. పాపిరెడ్డిపాలెం భూముల్లో నిరుపేదలకు ఇళ్ల స్థలాలు కేటాయించే వరకు సిపిఎం పోరాడుతుందని రాజా స్పష్టం చేశారు. ఫిబ్రవరి 3వ తేదీ ఆత్మకూరు బస్టాండ్ నుండి విఆర్‌సి గ్రౌండ్ వరకు జరిగే మహాప్రదర్శనలో కార్మికులు, కర్షకులు, రైతులు భూపోరాట నిరుపేదలు, పార్టీ సభ్యులు, ప్రజలు, పార్టీ సానుభూతిపరులు, రోడ్డు మార్జిన్ వ్యాపారస్తులు, ముఠా వర్కర్స్, ఆటో నాయకులు గూడ్స్‌షెడ్ ముఠా వర్కర్స్ అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. అనంతరం ఈబైక్ ర్యాలీ నరుకూరు, పేడూరు, కొలిదిబ్బ గిరిజన సంఘం, కృష్ణారెడ్డిపాలెం, కోవెరపాలెం, పాపిరెడ్డిపాలెం తోటపల్లిగూడూరు మీదుగా వరిగొండ, రావూరి వారి కండ్రిగ కాకుపల్లి సెంటర్, చిన్న చెరుకూరు గ్రామాల వరకు సాగింది. కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు పచ్చ మధు, మోచర్ల రాధయ్య, ఉండ్రాళ్ళ శీనయ్య, వేగూరు వెంకయ్య, పడుగుపాడు రైల్వే గూడ్స్ షెడ్ ముఠా వర్కర్స్ యూనియన్ నాయకులు వేగూరు శంకరయ్య, అన్నం పరశురామయ్య, నాసిన గోపి, వేగూరు వెంకటేష్, అన్నాబత్తిన శీనయ్య వెలిచెర్ల రామ చంద్రయ్య నరుకూరు సెంటర్ ఆటో యూనియన్ నాయకులు ట్రెజరర్ శివ, వెంకట శేషయ్య, గణేష్, భాషా, రఘు, కందిపాటి రమణమ్మ, అజ్మ, బొచ్చు వెంకటసుబ్బయ్య పాల్గొన్నారు.

కోవూరులో ప్రచారం నిర్వహిస్తున్న సిపిఎం నాయకులు

ప్రజాశక్తి-కోవూరు : ఫిబ్రవరి 1,2,3, తేదీల్లో జరిగే సిపిఎం 27వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని 3న జరిగే ర్యాలీ, బహిరంగ సభలో ప్రజలంతా పాల్గొని రాష్ట్ర మహా సభను జయప్రదం చేయాలని కోవూరు మైథిలీ సెంటర్ సిపిఎం శాఖ కార్యదర్శి ఎస్.కె.బాబు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో గండవరపు బుజ్జయ్య, పంది రమణయ్య, ఎస్‌కె చాన్‌బాషా, బాబు మేస్త్రీ, ఫాతిమా, గౌస్ బాషా, గౌసియా, గడ్డం శ్రీనివా సులు, ప్రభుదాసు, బాబు మేస్త్రీ, షఫీ, రామిశెట్టి వెంకటేశ్వర్లు, బి.వెంకటేశ్వర్లు, కార్మికులు, ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

కావలిలో కరపత్రాలు పంచుతున్న సిపిఎం నాయకులు

ప్రజాశక్తి-కావలి : సిపిఎం 27వ రాష్ట్ర మహాసభలు నెల్లూరు నగరంలో ఫిబ్రవరి 1, 2, 3వ తేదీలలో జరుగుతున్న సందర్భంగా కావలి పట్టణంలో విస్తృత ప్రచారాన్ని కొనసాగించారు. సుమారు నెలరోజుల నుండి మహాసభలను జయప్రదం చేయాలని కార్యకర్తలు ఇంటింటికి తిరుగుతూ కరపత్రాలను పంచుతూ మహాసభలు జయప్రదం చేయాలని ప్రజలను కోరుతున్నారు. ఈ సందర్భంగా సిపిఎం పట్టణ కార్యదర్శి పసుపులేటి పెంచలయ్య మాట్లాడుతూ రాష్ట్ర 27వ మహాసభలు నెల్లూరులో జరుగుతున్న సందర్భంగా నెల రోజుల నుండి కార్యకర్తలు ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంచడం వాల్‌పోస్టర్లను అంటించడం, సిపిఎం కార్యాలయం ముందు, పలు శాఖలలో జెండాలు ఆవిష్కరించడం, ప్రధాన కూడలిలో ఫ్లెక్సీ బోర్డులను ఏర్పాటు చేయడం, విస్తృతంగా మహాసభల కరపత్రాలను పంచడం మహాసభల ప్రచార జాతాలకు స్వాగతం పలికి జయప్రదం చేయడం జరుగుతుందని, మూడవ తేదీ జరిగే బహిరంగ సభకు జన సమీకరణ ఏర్పాట్లు జరుగుతుందని, ఈ మహాసభలు జయప్రదం చేసేందుకు కార్యకర్తలు కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ మహాసభలను జయప్రదం చేయాలని కావలి ప్రజానీకాన్ని కోరుతున్నామన్నారు. రాబోవు రోజులలో ఈ మహాసభలు ప్రజా పోరాటాలకు దిక్సూచి అని ప్రజల తరఫున పోరాటాలు కొనసాగించేందుకు ఈ మహాసభలు ఎంతో తోడ్పడతాయని తెలియజేశారు. కార్యక్రమాల్లో పట్టణ కమిటీ సభ్యులు వై.కృష్ణమోహన్, బి.కృష్ణయ్య, జి.మధుసూదన్ రావు, సీనియర్ నాయకులు పి.తిరుపాలు, నాయకులు కె.చెన్నయ్య, వి.బాబురావు, ఎస్‌కె అమీర్ భాషా, పి.శ్రీనుతో పాటు సిఐటియు నాయకులు, ప్రజాసంఘాల నాయకులు ఈ కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

బి. కృష్ణయ్యకు పరామర్శిస్తున్న వి. శ్రీనివాసరావు

కృష్ణయ్యకు విఎస్ఆర్ పరామర్శ

ప్రజాశక్తి-నెల్లూరుప్రతినిధి

సిపిఎం నెల్లూరు రూరల్ కార్యదర్శి బత్తల కృష్ణయ్యను సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు పరామర్శించారు. ఇటీవల చిన్న పాటి ప్రమాదం జరగడంతో ఆయన ఓ వైద్యశాలలో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న శ్రీనివాసరావు ఆసుపత్రికి వెళ్లి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రి వైద్యులు, కుటుంబ సభ్యులతో మాట్లాడారు. త్వరగా కోలుకోవాలని ఆయన ఆకాంక్షించారు.

'పొలం పిలుస్తోంది'

ప్రజాశక్తి-అనంతసాగరం

మండలంలోని ఆమనిచిరివెళ్ల, కామిరెడ్డిపాడు గ్రామాల్లోని రైతుసేవా కేంద్రాల్లో పొలంపిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి శ్రీధర్‌రెడ్డి పాల్గొని మాట్లాడుతూ కొన్ని వరిపొలాల్లో పొటాష్ లోపం గమనించామని, దాని నివారణకు ఎకరాకు 15 కిలోలు చొప్పున మ్యూరేట్ ఆఫ్ పొటాష్ వేసుకోవాలని, తర్వాత చిరుపొట్ట దశకు వచ్చేటప్పుడు 15 కిలోలు పొటాష్ ఎరువులు వేయడం వల్ల గింజ నాణ్యత బరువు మెరుగ్గా ఉంటాయన్నారు. పొటాష్ ఎరువులు వేయడం వల్ల పురుగులు తెగుళ్లను తట్టుకునే శక్తి మొక్కకి లభిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో పద్మారెడ్డి, మల్లెం కొండయ్య, తదితరులు పాల్గొన్నారు.

12 సచివాలయాలకు నలుగురే.. ఇంజినీరింగ్ అసిస్టెంట్లు

ప్రజాశక్తి వరికుంటపాడు

మండలంలోని 12 సచివాలయాలకు నలుగురే ఇంజినీరింగ్ అసిస్టెంట్లు దిక్కయ్యారు. పని చేయాలంటే విస్తీర్ణంలో ఎక్కువగా ఉండడం తో వారు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండ లేక నానా అవస్థలు పడుతున్నారు. విరువూరు సచివాలయం ఇంజనీరింగ్ అసిస్టెంట్‌గా సాయి తేజను నియమించగా అదనంగా పెద్దిరెడ్డిపల్లి తోటల చెరువు పల్లి సచివాలయాలకు ఇన్చార్జిగా నియమించారు. పి.సుధీర్‌బాబు గణేశ్వరాపురం, ఇంజనీరింగ్ అసిస్టెంట్ విధులు నిర్వహిస్తుండగా అదనంగా తూర్పు రొంపిదొడ్ల, రామపురం సచివాలయాలకు ఇన్‌ఛార్జిగా నియమిం చారు. ఆర్.నాగబాలుడు, జి.కొండారెడ్డిపల్లికి ఇంజనీరిం గ్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తుండగా తూర్పు బోయమడుగుల, కాంచెరువుకి అదనంగా నియ మించారు. ఎస్.నాగ ప్రద్యుమ్న తిమ్మారెడ్డిపల్లికి ఇంజనీరింగ్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తుం డగా వేంపాడు, వరికుంటపాడు సచివాలయాలకు ఇన్‌ఛార్జిగా ప్రభుత్వం నియమించింది. ఇప్పటి వరకు ఏ పనులు లేకపోవడం తో పెద్ద సమస్య తలెత్తలేదు. ప్రస్తుతం పిఎంఎవై, గ్రామాలలో కూడా సిమెంట్ రోడ్డు పనులు జరుగుతూ ఉన్నాయి. గృహనిర్మాణాలు మొదలయ్యాయి కదా వారు ఎక్కడని ఉండగలరు.. ఎక్కడా ప్రజలకు అందుబాటులో ఉండలేని పరిస్థితి ఏర్పడింది. ప్రజలకు కూడా అందుబాటులో ఉండేది కష్టతర మైంది. అధికారులు స్పందించి మిగతా సచివాల యాలకు కూడా రెగ్యులర్ ఇంజనీరింగ్ అసిస్టెంట్లను నియమిస్తే ఇబ్బందులు ఉండవని పలు గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

ఆకట్టుకున్న సింహపురి పుస్తక మహోత్సవం

ప్రజాశక్తి-నెల్లూరు

నగరంలోని విఆర్‌సి మైదానంలో జనవరి 28 నుండి ఫిబ్రవరి మూడో తేదీ వరకు నిర్వహిస్తున్న సింహపురి పుస్తక మహోత్సవం పుస్తక ప్రియులు, యువతను ఆకట్టుకుంటుంది. ఈ పుస్తక మహోత్సవం ఫిబ్రవరి మూడో తేదీ వరకు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు విజయవాడ బుక్ ఫెస్టివల్ సొసైటీ అధ్యక్షులు కె.లక్ష్మయ్య తెలిపారు. ఈ ప్రాంగణంలో ఆరుద్ర సాహిత్య వేదికపై జనవరి 28వ తేదీ నుండి అనేక సాహిత్య కార్యక్రమాలు జరుగుతుండగా గురువారం నాడు 'నేను చదివిన పుస్తకం' అనే శీర్షికతో కార్యక్రమం నిర్వహించారు.

కార్యక్రమంలో మాజీ ఎంఎల్‌సి విఠపు బాలసుబ్రమణ్యం, ఈతకోటి సుబ్బారావు, డాక్టర్ కాలేషా, పుస్తక ప్రియులు వారు చదివిన పుస్తకం గురుంచి మాట్లాడారు. ప్రజలలో సైన్స్ భావజాలను పెంపొందించే జన విజ్ఞాన వేదిక వారి ఆధ్వర్యంలో ఆస్ట్రోటూరిజం కార్యక్రమం నిర్వహించారు. శుక్రగ్రహం, నక్షత్రాలను టెలిస్కోప్‌లో చూసి అంతరీక్ష వీక్షణ అనుభూతి పొందారు.

టెలీస్కోప్ ద్వారా అంతరీక్ష వీక్షణం

పుస్తకాలతో చిన్నారులు

పుస్తకాలను వీక్షిస్తున్న పాఠకులు

ప్రభుత్వ రుణాలను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి-ఎఎస్‌పేట : మండలంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ, ఎస్‌సి కార్పొరేషన్, ఇతర కార్పొరేషన్ ద్వారా ఆర్థికంగా వెనుకబడిన వారికి, జీవనోపాధి కల్పించే నిమిత్తం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఎంపిడిఒ పి.ప్రసన్న కుమారి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ సబ్సిడీ రుణాలు 53 మందికి రూ.115 లక్షలతో సబ్సిడీతో కూడిన బ్యాంకు రుణాలు ఇవ్వబడునని తెలిపారు. ఈ రుణాలు కావాల్సిన వారు 7వ తేదీ లోపు ఆన్‌లైన్‌లో అప్లై చేసుకోవాలని తెలిపారు. బిసి కార్పొరేషన్ ద్వారా 30 మందికి, కాపు కార్పొరేషన్ ద్వారా నలుగురికి, రెడ్డి కార్పొరేషన్ ద్వారా నలుగురికి, ఈ బిసి కార్పొరేషన్ ద్వారా ఇద్దరికీ, కమ్మ కార్పొరేషన్ ద్వారా ఇద్దరికీ, ఆర్యవైశ్య కార్పొరేషన్ ద్వారా ఒకరికి, ఎస్‌సి కార్పొరేషన్ ద్వారా పదిమందికి మొత్తం 53 మందికి రుణాలు మంజూరు చేస్తామన్నారు.

ప్రజాశక్తి-అనంతసాగరం : మండలంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ద్వారా 30 యూనిట్లు, ఎస్‌సి కార్పొరేషన్ ద్వారా 22 యూనిట్లకు ఇతర కార్పొరేషన్ల ద్వారా ఆర్థికంగా వెనకబడిన వారికి జీవనోపాధి కల్పించే నిమిత్తం 14 యూనిట్లు మొత్తము 66 మంది లబ్ధిదారుల ఎంపిక కోసం 50శాతం సబ్సిడీతో కూడిన బ్యాంక్ రుణాలు పొందడానికి 7వ తేదీ లోపల ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని ఎంపిడిఒ ఐజాక్‌ప్రవీణ్ తెలిపారు. సబ్సిడీ రుణాలకు దరఖాస్తు చేసేవారు వారి దరఖాస్తును https://apobmms.apcfss.inలో ఫిబ్రవరి 7వ తేదీ లోపల ఆన్‌లైన్ చేయాలని కోరారు. దరఖాస్తుదారులు కులం సర్టిఫికెట్, పుట్టిన తేదీ సర్టిఫికెట్, రేషన్ కార్డు, ఆధార్ కార్డు, పాస్‌పోర్ట్ సైజ్ ఫొటో, బ్యాంక్ పాస్‌బుక్, ఫోన్‌నెంబర్ తీసుకుని ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు.

ప్రజాశక్తి-వింజమూరు : బిసి కార్పొరేషన్ ద్వారా అమలు చేస్తున్న సబ్సిడీ రుణాలను సద్వినియోగం చేసుకోవాలని ఎంపిడిఒ శ్రీనివాసరెడ్డి తెలిపారు. అందుకోసం దరఖాస్తులను 30వ తేదీ నుండి ఫిబ్రవరి 7వ తేదీ వరకు స్వీకరిస్తారని తెలిపారు. ఈ రుణాలకు సంబంధించి వెనుకబడిన తరగతులతో పాటు ఈ బిసి, కమ్మ, రెడ్డి, ఆర్యవైశ్య, బ్రాహ్మణ, కాపు కులాల చెందినవారు ఒబి ఎంఎంఎస్ వెబ్‌సైట్లో దరఖాస్తులు చేసుకోవచ్చని తెలిపారు. స్వయం ఉపాధి పనులు స్థాపించడానికి కోసం ప్రభుత్వం బ్యాంకు లింకేజీ సబ్సిడీతో కూడిన ఈ రుణాలను మంజూరు చేస్తున్నామన్నారు. వీటితోపాటు ఫార్మసీ పూర్తి చేసిన వారు ఆయా వర్గాలకు చెందిన నిరుద్యోగులు జనరిక్ మందులు షాపులను ఏర్పాటు చేసుకోవడానికి అవకాశం ఉందన్నారు. వింజమూరు మండలానికి సంబంధించి బిసి 30, ఈ-బిసి 2, కమ్మ 3, రెడ్డి 3, ఆర్యవైశ్య 1, బ్రాహ్మణ 1, కాపు 4 మొత్తం 44 యూనిట్లు సంబంధించి దరఖాస్తులను స్వీకరిస్తామని తెలిపారు. ఈ రుణాలకు సంబంధించి జత పరచాల్సిన ఆధార్, క్యాస్ట్ సర్టిఫికెట్లు ఇన్‌కమ్ సర్టిఫికెట్ ఎడ్యుకేషన్ వివరాలు యూనిట్ రుణాలు వివరాలు స్థానిక సచివాలయంలో కానీ, మీసేవలో కానీ లేదా స్వయంగా దరఖాస్తును చేసుకోవచ్చని తెలియజేశారు. ప్రభుత్వం అందజేస్తున్న రుణాలను సద్వినియోగం పరచుకోవాలని కోరారు.

సమస్యల పరిష్కారానికి కృషి

ప్రజాశక్తి-దుత్తలూరు

మండలంలోని అన్ని గ్రామాల పంచాయతీల్లో ఉన్న సమస్యలపై ప్రతిఒక్కరూ సహకరించాలని ఎంపిపి చేజర్ల జయంత్ రెడ్డి తెలిపారు. గురువారం మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఆయన అధ్యక్షతన మండల సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని సమస్యలపై ప్రతిఒక్కరూ ముందస్తు జాగ్రత్తగా తీసుకోవాలని అధికారులను సూచించారు. రానున్న వేసవి ఎద్దడికి నీటి సమస్యలు లేకుండా సంబంధించి అధికారులు ముందుగానే తగిన ఏర్పాటలను సిద్ధం

మాట్లాడుతున్న ఎంపిపి చేజర్ల జయంత్‌రెడ్డి

చేయాలని తెలిపారు. అంతేకాకుండా గ్రామాల్లోని కరెంటు సమస్యలు లేకుండా చూడాలని సంబంధిత అధికారికి తెలియ జేశారు. పలు సమస్యలపై సర్పంచులు అడిగిన విధివిధానాలను సంబంధిత అధికారులు వెంటనే పరిష్కరించే దిశగా అడుగులు వేయాలన్నారు. అంతేకాకుండా బిసి కార్పొరేషన్ రుణాలు మంజూరు కోసం కార్యదర్శులు ముందుండి లబ్ధిదారుల దరఖాస్తులను స్వీకరించి లోను విషయంలో వాళ్లకి సహకరించాలని ఆయన తెలిపారు. ప్రతిఒక్కరూ మండల సమస్యలపై ముందస్తు జాగ్రత్తగా ఉంటే వేసవికాలంలో ఎటువంటి ఇబ్బంది కలగకుండా ఉంటుందని ఆయన తెలిపారు. కార్యక్రమంలో జెడ్‌పిటిసి లెక్కల లక్ష్మీకాంతమ్మ, ఎంపిడిఒ మీసాల వెంకటేశ్వర్లు, మండలంలోని అన్నిశాఖల అధికారులు, సర్పంచులు, ఎంపిటిసిలు, కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది, వెలుగు కార్యాలయ సిబ్బంది, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

బస్ సర్వీస్‌ను పునరుద్ధరించాలి

ప్రజాశక్తి-ఎఎస్‌పేట : ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ శ్రీ శ్రీ హజరత్ ఖాజా నాయబ్ రసూల్ దర్గా ఉన్న ఎఎస్‌పేట నుంచి కసుమూరుకు బస్సు సర్వీసును పునరుద్ధరించాలని సిపిఎం మండల కార్యదర్శి మొగల్ నిస్సార్ అహ్మద్ తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలు ఒకటైన రహమదాబాద్ నుంచి కసుమూరుకు ఉదయం 6 గంటలకు సర్వీసు ఉండేదని, కొద్ది కాలం నుంచి ఆ సర్వీస్ నిలిపివేశారని, ఇటీవల భక్తుల రాక ఎపి, తమిళనాడు, తెలంగాణ, మహారాష్ట్ర నుంచి భక్తులు ఎక్కువగా వస్తున్న ప్రదేశం కాబట్టి ఇక్కడికి వచ్చే భక్తులు కచ్చితంగా కసుమూరుకు, కొన్ని అనారోగ్య సమస్యలపై, కచ్చితంగా కసుమూరులోని కరిముల్లాషా మస్తానయ్య దర్గాకు వెళ్తుంటారని కావున ఈ విషయాన్ని జిల్లా అధికారులు, ఆర్‌టిసి అధికారులు గుర్తించి ఆ సర్వీసును పునరుద్ధరించాలన్నారు. సిపిఎం నాయకులు దిలీయాజ్, సలాం, ఖజా రంతుల్లా, సిఐటియు నాయకులు గయాజ్ తదితరులు కోరుతున్నారు.

వివరాలు తెలియజేస్తున్న అధికారిణి జయశ్రీ

31లోపు నగదు చెల్లించాలి

ప్రజాశక్తి-ఉదయగిరి

మండలంలో వ్యవసాయ రైతులు బిందు సేద్యం పరికరాలైన డ్రిప్పులను పొందడానికి 31వ తేదీ లోపు నగదును చెల్లించాలని మండల ఉద్యానవనం అధికారిణి ఒ.జయశ్రీ తెలిపారు. ఈ సందర్భంగా గురువారం మండల పరిధిలోని అప్పసముద్రం గ్రామంలో రైతులకు ఆమె డ్రిప్పు పరికరంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బిందు సేద్యం రుణాలు చెల్లించడానికి స్పెషల్ డ్రైవ్‌గా కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. ఈ డ్రిప్ దరఖాస్తులు చేసుకునే రైతులు గ్రామంలోని రైతు సేవా కేంద్రంలో గ్రామ వ్యవసాయ సిబ్బందిని కలిసి నగదును చెల్లించాలన్నారు. రైతులు ఎటువంటి సందేహం ఉన్న వ్యవసాయ సహాయకులను కలిసి ఎంతవరకు అవసరం అగును అంతవరకు మాత్రమే నగదును చెల్లించి ఈ పరికరాలను ఉపయోగించుకోవాలని ఆమె కోరారు. సిబ్బంది కార్యాలయంలో అందుబాటులో ఉంటారని ఈ అవకాశాన్ని 31వతేదీ లోపు ప్రతిరైతు ఉపయోగించుకోవాలన్నారు.

పలుచోట్ల పశు ఆరోగ్య శిబిరం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

మండలంలోని నారంపేట గ్రామంలో గురువారం పశు ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించారు. స్థానిక సర్పంచ్ కంచర్ల మాధవి, మాజీ ఎంఎల్‌ఎ కంచర్ల శ్రీహరి నాయుడు టిడిపి నాయకులు తోమాటి వేణులు ప్రారంభించారు. కార్యక్రమంలో ప్రాంతీయ పశు వైద్యశాల డాక్టర్ ఎస్.జయచంద్ర సిబ్బందితో కలిసి 128 గొర్రెలు, 60 మేకలు, 62 గేదెలకు, 74 లేక దూడలకు మందులు తాగించారు. 26 గర్భకోశ వ్యాధి పశువులకు చికిత్సలు చేశారు. మేలైన పశుగ్రాసం పెంపకం పశుయాజమాన్య పశువులలో వచ్చే వివిధ రకాల వ్యాధులు, ముందు జాగ్రత్త చర్యలుగా వ్యాధి నిరోధక టీకాలు కార్యక్రమం గురించి రైతులకు అవగాహన కల్పించారు.

ప్రజాశక్తి-సంగం : స్థానిక పశువైద్యశాలలో గురువారం పశు వైద్యాధికారి సురేష్ ఆరోగ్య శిబిరం నిర్వహించారు. పశువులకు వివిధ రకాల వ్యాధులకు సంబంధించి ఆయన చికిత్స చేశారు. రైతులకు ప్రభుత్వ పథకాలు, పశుగ్రాసం పెంపకం,

సంగంలో మందులు అందజేస్తున్న డాక్టర్ సురేష్

టీకాల కార్యక్రమంపై అవగాహన కల్పించారు. అనంతరం రైతులకు నట్టల నివారణ మందులను పంపిణీ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం మొట్ట మొదటి సారిగా గేదెలు, ఆవులు, దూడలకు నట్టల నివారణ మందులను అందించే కార్యక్రమం చేపట్టిందని తెలిపారు. ఇప్పటి వరకు గొర్రెలు, మేకలకు మాత్రమే నట్టల నివారణ మందులను అందించేవారమన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో రైతులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఎంఇఒ ఆకస్మిక తనిఖీలు

ప్రజాశక్తి-ఎఎస్‌పేట

మండలంలోని శ్రీకొలను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం ఎంఇఒ డి.సాయిప్రసాద్ ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలో నిర్వహిస్తున్న సెల్ఫ్ అసెస్మెంట్ పరీక్షల నిర్వహణపై పర్యవేక్షణ చేశామన్నారు. అదేవిధంగా మన బడి - మన భవిష్యత్ పనులు పరిశీలించామని తెలిపారు. ఆ పనులను త్వరగా పూర్తి చేయాలని ఇంజనీరింగ్

పరిశీలిస్తున్న ఎంఇఒ సాయిప్రసాద్

అసిస్టెంట్ బ్రహ్మానంద రెడ్డికి, ప్రధానోపాధ్యాయులు నిరంజన్‌కు సూచించారు.

ప్రమాదకరంగా విరువూరు రోడ్డు..

ప్రజాశక్తి వరికుంటపాడు

ప్రకాశం జిల్లా పామూరు నుంచి నెల్లూరు జిల్లా విరువూరు వెళ్లే రోడ్డు కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో ప్రాణాంతకంగా మారింది. దెబ్బతిన్న రోడ్లకు అతుకులు వేసేందుకు ప్రభుత్వం ఇటీవల నిధులు మంజూరు చేసింది. అందులో భాగంగా పని పూర్తి చేసేందుకు ఒప్పుకున్న కాంట్రాక్టర్ రోడ్డు వెంట గుంటల్లో చిప్స్ నింపి వదిలేయడంతో వాహనదారులకు ప్రాణాంతకంగా మారింది. ఒకవైపు ఉదయం 10 గంటల వరకు పొగ మంచుతో నిండిపోయి ఉండడం రోడ్డుమీద ఏ చిన్నపాటి వాహనం వెళ్లినా దుమ్ముతో నిండిపోవడంతో దారి కనిపించక ఎదురుగా వచ్చే వాహనాలు గుర్తించలేక వాహనదారులు అవస్థలు పడుతున్నారు. ద్విచక్ర వాహనాలపై వెళ్లేవారు అయితే కళ్లలో దుమ్ము పడుతుండడంతో ఒక కిలోమీటర్ కూడా వెళ్లలేని పరిస్థితులు ఎదురయ్యాయని వాపోతున్నారు. సంబంధిత

దుమ్ముతో నిండి ప్రాణాంతకంగా మారిన విరువూరు రోడ్డు

శాఖ అధికారులు స్పందించి ప్యాచ్‌వర్క్ త్వరగా పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

జారి పడిపోతున్నాం...

గర్నెపూడి జార్జి, కృష్ణరాజుపల్లె

రోడ్డు మరమ్మతుల నిమిత్తం కంకర పరిచి కాంట్రాక్టర్ మిన్నకుండి పోవడంతో మహిళలతో ద్విచక్రంలో వెళతుండగా కంకర జారి కింద పడి

పోతున్నాం. మహిళలు ఒకవైపు కూర్చోవడం వలన రోడ్డు సక్రమంగా లేక పోవడంతో పడిపోయే గాయాల పాలు అవుతున్నారు. పెద్దప్రమాదాలు చోటు చేసుకోక ముందే అధికారులు రోడ్డు మరమ్మతుల పనులు పూర్తి చేయాలి.

రోడ్డుపై దుమ్ముతో వెళ్లలేకున్నాం..

మట్ల వినోద్ యాదవ్, విరువూరు గ్రామం

గుంతలమయంగా ఉన్న రోడ్డును చెడగొట్టి చిప్స్ వేసి వదిలేయడంతో ద్విచక్ర వాహనదారులు రోడ్డుపై వెళ్లలేక పోతున్నారు. దానికి తోడుగా ఎదురుగా ఏదైనా పెద్ద

వాహనం వస్తే ఆ దుమ్ముతో మరొక వాహనం కనిపించక ప్రమాదాలు చోటు చేసుకునే అవకాశం ఉంది. రాత్రి సమయంలో వాహనం అదుపుతప్పి వాహనదారులు పడిపోతున్నారు.

చంద్రబాబు ప్రభుత్వానికి గుదిబండలా మారిన జగన్ అప్పులు

ప్రజాశక్తి-కావలి

జగన్ చేసిన అప్పులు చంద్రబాబు ప్రభుత్వానికి గుది బండలా తయారయ్యాయని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి తెలిపారు. గురువారం ఆయన మీడియా తో మాట్లాడుతూ గడిచిన 7 నెలల్లో ఆరోగ్యశ్రీ, ధాన్యం బకాయిలు, ఫీజు రీయింబర్స్‌మెంట్ లాంటి జగన్ ప్రభుత్వ బకాయిలు 22,000 కోట్లను చంద్రబాబు ప్రభుత్వం చెల్లించింద న్నారు. ఏడాదికి 71 వేల కోట్లు అసలు, వడ్డీ చెల్లించా లని, ఇవి చంద్రబాబు ప్రభుత్వానికి గుది బండలా మారాయన్నారు. జగన్ ప్రభుత్వం రూ. 1.40 లక్షల కోట్లు ఉన్నాయని, ఈ స్థాయిలో గతఏప్రభుత్వం బకాయిపెట్టలేదన్నారు. తెచ్చిన అప్పులు ప్రభుత్వ ఆదాయం పెంచేసాగునీటిప్రాజెక్టులు, అమరావతి నిర్మాణం లాంటి వాటిపై కాకుండా విలాసాలు, జల్సా లకు ఖర్చు చేసి తినేశారని మండిపడ్డారు.

వైద్యశిబిరం నిర్వహిస్తు దృశ్యం

పశు వైద్యఆరోగ్య శిబిరం

ప్రజాశక్తి-విడవలూరు

గడ్డితిని పాలిచ్చే మూగ జీవాల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ వాణి శంకర్ మండల పరిధిలోని దంపూర్ గ్రామ గోల్కొండ కోటలో పశు వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో పశువులకు సంబంధించిన వ్యాధులకు మందులు పంపిణీ చేశారు. అనంతరం రైతుల సమక్షంలో పశువులకు డి వార్మింగ్ ఇచ్చారు.కార్యక్రమంలో పశు వైద్య సిబ్బంది, రైతులు, టిడిపి నాయకులు పాల్గొన్నారు

ఘనంగా గాంధీజయంతి

ప్రజాశక్తి-నెల్లూరు

అహింసాయుత మార్గంలో దేశానికి స్వాతంత్ర్యాన్ని సాధించిన మహాత్ముడు గాంధీజీ అని, ఆయన చూపిన శాంతిమార్గంలో ముందుకు నడవాలని ఇన్‌చార్జి కలెక్టర్ కె కార్తీక్ పేర్కొన్నారు. గురువారం మహాత్మా గాంధీ వర్ధంతిని పురస్కరించుకుని కలెక్టరేట్‌లోని గాంధీ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు.డిఆర్‌ఓ జె ఉదయభాస్కర్‌రావు, కలెక్టరేట్ ఎవో విజయ్‌కుమార్, డిడి ఐఅండ్‌పిఆర్ సదారావు ఉన్నారు.

వీధి దీపాల నిర్వహణ పర్యవేక్షణ తప్పనిసరి

ప్రజాశక్తి-నెల్లూరు

నగరపాలక సంస్థ పరిధిలోని అన్ని డివిజన్లలో విద్యుత్ స్తంభాలకు వీధి దీపాలను అమర్చి వాటి నిర్వహణను క్రమం తప్పకుండా పర్యవేక్షించాలని అధికారులను కమిషనర్ ఆదేశించారు.పారిశుద్ధ్య పనుల పర్యవేక్షణలో భాగంగా నగరపాలక సంస్థ పరిధిలోని స్థానిక 25 వ డివిజన్ బుజ బుజ నెల్లూరు పరిసర ప్రాంతాలలో కమిషనర్ గురువారం పర్యటించారు. కమిషనర్ మాట్లాడుతూ డివిజన్ పరిధిలోని అన్ని వీధుల్లో క్రమంతప్పకుండా డ్రైన్ కాలువల పూడికతీత, సిల్టు ఎత్తివేత పనులను చేపట్టాలని సూచించారు. డ్రైను కాలువలు, రోడ్ల నిర్మాణం అవసరమైన ప్రాంతాలను గుర్తించి ప్రణాళికలను సిద్ధం చేయాలని కమిషనర్ సూచించారు. అనంతరం స్థానిక డైకాస్ రోడ్డు వెంగళరావు నగర్ సమీపంలోని అన్న క్యాంటీన్ ను కమిషనర్ సందర్శించారు.కార్యక్రమంలో నగరపాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ చెన్నుడు, ఇంజనీరింగ్ విభాగం ఈ.ఈ. శేషగిరిరావు, వెటర్నరీ వైద్యులు డాక్టర్ మదన్ మోహన్, వార్డు సచివాలయ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

పరిశీలిస్తున్న దృశ్యం

అన్న క్యాంటీన్ల నిర్వహణపై సమీక్ష

ప్రజాశక్తి-నెల్లూరు

ఉమ్మడి జిల్లా పరిధిలోని కావలి, ఆత్మకూరు, గూడూరు, నాయుడుపేట, సూళ్లూరుపేట, వెంకటగిరి, కందుకూరు మున్సిపాలిటీల పరిధిలోని అన్న క్యాంటీన్ల నిర్వహణ ను ఆదర్శంగా తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్లకు నగర పాలక సంస్థ కమిషనర్ సూర్య తేజ సూచించారు. మున్సిపల్ కమిషనర్లు, అన్న క్యాంటీన్ల స్పెషల్ అధికారులు, క్యాంటీన్ల నిర్వాహకులతో సమీక్షను కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్ హాగంలో గురువారం నిర్వహించారు. కమిషనర్ మాట్లాడుతూ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా రూపొందించి నిర్వహిస్తున్న అన్న క్యాంటీన్ లను ప్రభుత్వ ఆదేశాల మేరకు నగరపాలక సంస్థ పరిధిలో పాత మున్సిపల్ ఆఫీస్, తడికల బజార్ కూడలి, ఇందిరా భవన్ రోడ్డు, ఫిష్ మార్కెట్, వెంగళరావు నగర్, మద్రాసు బస్టాండ్, రామ లింగాపురం కూడలి ప్రాంతాల్లో అన్న క్యాంటీన్లను ఏర్పాటు చేసి ప్రజలకు మూడు పూటలా ఆహారాన్ని సరియైన సమయమునకు అందిస్తున్నామని తెలిపారు. అన్న క్యాంటీన్లలో క్వాలిటీ, క్వాంటిట ీలను మెరుగుపరిచి, ఆహారంలో రుచి శుచి ఉండేలా అధికారులు, సచివాలయ కార్యదర్శులు పర్య వేక్షించాలని ఆదేశించారు.అదనపు కమీషనర్ నందన్, స్పెషల్ అధికారులు చెన్నుడు, కావలి, ఆత్మకూరు,గూడూరు,నాయుడుపేట,సూళ్లూర ుపేట,వెంకటగిరి, కమిషనర్లు, వేణు, రహంతూ జానీ, శేషగిరి రావు, క్యాంటీన్ల నిర్వాహకులు గణేష్, అనిల్, సాయి, నిఖిల్ ఉన్నారు.

మాట్లాడుతున్న కమిషనర్

మిశ్రమ దాణా తయారీపై శిక్షణ

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

కృష్ణపట్నం గ్రామాలకు చెందిన పశువుల పెంపకం రైతులకు తక్కువ ఖర్చుతో స్థానికంగా లభించే పదార్థాలతో పశువుల మిశ్రమ దాణాను తయారు చేయడానికి పశువుల పాల ఉత్పత్తిని పెంచడానికి పశువుల మిశ్రమ దాణాను తయారీ విధానాన్ని అదానీ ఫౌండేషన్ తమ కార్యాలయంలో గురువారం రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించింది. కృష్ణపట్నం ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్ కార్యాలయ ఆవరణలో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.చిల్లకూరు మండలం, మోమిడి పశుసంవర్ధక కేంద్రం పశు సంవర్ధక శాఖ వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ షిరాజ్ ఖాన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో లింగవరం గ్రామ వెటర్నరీ అసిస్టెంట్ హరీష్, మోమిడి గ్రామ పశు వైద్యాధికారి జగదీష్ పాల్గొన్నారు. పశువుల పెంపకం రైతులకు పశువుల మిశ్రమాన్ని ఎలా తయారు చేయాలో శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా శిక్షణ పొందిన రైతులు మాట్లాడుతూ అదానీ కష్ణపట్నం పోర్ట్ లిమిటెడ్ మిశ్రమ దాణాను తయారీ విధానం వలన తక్కువ ఖర్చు పశువుల పాల ఉత్పత్తి పెరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో అదానీ ఫౌండేషన్ హెడ్ రాజేష్ రంజన్ షేక్ షాహుల్ హమీద్, డాక్టర్ సి.హెచ్. రమేష్ బాబు, మురళీ పాల్గొన్నారు.

మాట్లాడుతున్నవ్యవసాయాధికారి

పలువురికి ఉద్యోగోన్నతి

ప్రజాశక్తి-నెల్లూరు

నగరపాలక సంస్థలోని పలు డివిజన్లలో పారిశుధ్య వర్కర్లుగా విధులు నిర్వహిస్తున్న బి. చిన్న పాపయ్య, జి. భాస్కరయ్య, టి. శ్రీనివాసులు, ఎమ్. కిరణ్ కుమార్, మెక్ బహదూర్ ఖత్రి, పి.జీవరత్నం, ఎస్. రాఘవులు లకు మేస్త్రీలుగా, మేస్త్రి గా విధులు నిర్వహిస్తున్న జి. డేనియల్ ను హెల్త్ అసిస్టెంట్ గా ఉద్యోగోన్నతి కల్పిస్తూ కమిషనర్ సూర్య తేజ ఉత్తర్వులు అందించారు. కార్పొరేషన్ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్ నందు గురువారం జరిగిన ఈ కార్యక్రమంలో ఉద్యోగన్నతి పొందిన సిబ్బంది అంతా పాల్గొన్నారు.

ఎన్‌టిఆర్ నగర్‌లో అగ్నిప్రమాదం

ప్రజాశక్తి-నెల్లూరు

స్థానిక 11వ డివిజన్ పరిధిలోని ఎన్‌టిఆర్ నగర్ మూడో బిట్ ప్రాంతంలో ఈగ . చెంచయ్య ఇంటిలో షార్ట్ సర్క్యూట్ కారణంగా అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో ఇంటిలోని రెండు గదులల్లో ఉన్న సామాన్లు అగ్నికి ఆహుతయ్యాయి. దాదాపు రూ. 80,000 వరకూ ఆస్తి నష్టం ఉంటుందని బాధితులు తెలిపారు. సిపిఎం నగర కమిటీ సభ్యులు పి.సూర్యనారాయణ, టిడిపి డివిజన్ అధ్యక్షుడు గొడ్డేటి.నాగేంద్ర ,వైసీపీ నేత సంపతి.మహేష్ యాదవ్ పార్టీ నాయకులు ఘటనా స్థలాన్ని పరిశీలించారు. బాధిత కుటుంబానికి అన్ని విధాల అండగా ఉంటామని హామీ ఇచ్చారు. వైసిపి నేత ఉసా.శ్రీనివాసులు,మధు బియ్యం బస్తా,నిత్యవసర సరుకులు అందజేశారు. అగ్నిమాపక సిబ్బంది యల్.మస్తాన్ రావు, జె.అనిల్,టీ.శ్రీనివాసులు, వై.స్వరూప్ కుమార్, సునీల్ పాల్గొన్నారు.

కావలిలో డిప్యూటీ సిఇఓ తనిఖీలు

ప్రజాశక్తి-కావలి

నెల్లూరు జిల్లా పరిషత్ డిప్యూటీ సిఇఓ జె. మోహన్‌రావు గురువారం మండలంలో పర్యటించారు. ఈ సందర్భంగా వారు గౌరవరం సచివాలయంలో సందర్శించారు.ఇక్కడ ప్రస్తుతం జరుగుతున్న సర్వేలు, సచివాలయం రికార్డులను, హాజరు వివరాలు, సిబ్బంది పనితీరును అడిగి తెలుసుకున్నారు.అదేవిధంగా కావలి మండల పరిషత్ కార్యాలయాన్ని సందర్శించారు.అన్ని పంచాయతీలో 15 ఫైనాన్స్ గ్రాంట్ వినియోగ వివరములు సచివాలయాల పనితీరు సిబ్బంది హాజరు..ప్రస్తుతం జరుగుతున్న సర్వేలలో మండలంలోని ప్రగతి మండల పరిధిలో చేపట్టిన పనుల వివరాలు, అంశాలను అడిగి తెలుసు కున్నారు. మరింత ప్రగతిని సాధించుకొనుటకు తగిన సూచనలు, సలహాలిచ్చారు. కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి సి. హెచ్.శ్రీదేవి, ఇన్‌ఛార్జి పిఓపిఆర్డి అబ్దుల్ సమద్, సీనియర్ అసిస్టెంట్.సత్యనారాయణ, ఇతర కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

బాల్య వివాహాలపై అవగాహన

ప్రజాశక్తి-కోవూరు

తల్లిదండ్రులు తమ బిడ్డలకు పెళ్లీడు వయస్సు రాకుండానే బాల్య వివా హాలు చేయడం వలన భవిష్యత్తులో వారు అనేక సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని కోవూరు ఐసిడిఎస్ సూపర్‌వైజర్ ప్రమీల తెలిపారు. మండలంలోని ఇనమడుగు పంచాయతీ అట్ల కాలనీలో గురువారం బాల్య వివాహాలు, తదితర అంశాలపై తల్లులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆడపిల్లకు పెళ్లీడు వయస్సు రాకుండానే వివాహం చేస్తే వారికి ఆరోగ్యపరమైన సమస్యలు ఉత్పన్నం అయ్యే పరిస్థితి వస్తుందన్నారు. వాస్తవంగా బాల్య వివాహాలు చేయడం చట్టరీత్యా నేరమని, దీనికి శిక్షలు ఉన్నాయన్నారు. అనంతరం ప్లకార్డులు ధరించి గ్రామంలో ర్యాలీ చేశారు. కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు పాల్గొన్నారు.

ఎర్రజెండా 'పండుగ'.. జనం 'గుండెల' నిండుగా..!

సుందరయ్య విగ్రహం వద్ద ఎర్రజెండా రెపరెపలు

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

కమ్యూనిస్టులు ఎక్కడ....ఓట్లు లేవు...సీట్లులేవు... అనుకుని సంబరపడిపోయే వారు ఒక్కసారి నెల్లూరుకు రావాల్సిందే. సిపిఎం 27వ రాష్ట్ర మహాసభలకు సింహపురి అరుణపతాకాలతో రెపరెపలాడిపోతోంది. ఫిబ్రవరి 1,2,3 తేదీల్లో జగరనున్న సభల విజయవంతానికి ఆపార్టీ నాయకులు , కార్యకర్తలు రాత్రి, పగలు తేడా లేకుండా కష్టపడుతున్నారు. మూడు రోజులు జరిగిన సాంస్కృతికోత్సవాలు ఘనంగా ముగిశాయి. ప్రతినిధుల సభ, ప్రదర్శన, బహిరంగ సభలకు ప్రచారం నిర్వహిస్తున్నారు. సభల విజయవంతానికి 53,54 డివిజన్ల సిపిఎం నాయకులు, కార్యకర్తలు భారీ స్కూటర్ ర్యాలీ నిర్వహించారు. ప్రతినిధుల సభ జరిగే అనిల్ గార్డెన్ (సీతారాం ఏచూరి) నగర్‌ను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతున్నారు. మాగుంట లేవుట్‌లో ఎర్రకోట నమూనాతో భారీ స్వాగత ద్వారం ఏర్పాటు చేశారు. అక్కడ నుంచి హాల్ వరకు తోరణాలు కట్టారు. ప్రతినిధుల సభ ప్రాంగంలో కేరళ తరహా ఇంటి నిర్మాణం చేశారు. ఉద్యమంలో మర ణించిన కమ్యూనిస్టు నాయకుల ఫొటోలతో ప్రాంగణమంతా అలంకరిస్తున్నారు. వేదికపై పుచ్చలపల్లి సుందరయ్య , జక్కా వెంకయ్య, సీతారాం ఏచూరి ఫొటోలతో , ఎల్ఇడి స్కీన్ ఏర్పాటు చేస్తున్నారు. ప్రదర్శన ప్రారంభం కానున్న ఆత్మకూరు బస్టాండ్ సెంటర్ ఎర్రబారింది. నెల్లూరు నగర పార్టీ నేతలు ప్రత్యేకంగా క్రేన్ సహాయంతో ఏర్పాట్లు చేశారు. స్థానిక 15 వ డివిజన్‌లోని జ్యోతిరావ్ పూలే విగ్రహం వద్ద ఆర్చ్ ఏర్పాటు చేశారు. సుందరయ్య బొమ్మ వద్ద సుందరీకరణ చేశారు. ఎర్రతోరణాలతో ఆ ప్రాంతం ఎర్రగా మారిపోయింది. గాంధీబొమ్మ, విఆర్‌సి సెంటర్, ఆర్‌టిసి, కెవిఆర్ మీదుగా వేదాయపాళెం వరకు తోరణాలు, బ్యానర్లు, ప్లెక్సీలతో అలంకరించారు. నగరంలో ఎటూ చూసినా... ఏ నోట విన్నా సిపిఎం మహాసభల గురించే చర్చసాగుతోంది. తమ కోసం పనిచేసిన సిపిఎం సభల విజయవంతం చేసుకోడానికి సిపిఎం, ప్రజా సంఘాల నాయకులు, కార్యకర్తలు విస్తృతంగా సేవలందిస్తున్నారు. రాష్ట్ర నలుమూల నుంచి వచ్చే ప్రతినిధులకు మంచి వసతి, భోజనం, ఏర్పాట్లు చేస్తున్నారు. 3 వతేది జరిగే ప్రదర్శన , బహిరంగ సభ విజయవంతానికి విస్తృత ప్రచారం నిర్వహించారు. కేంద్ర, రాష్ట్ర నాయకులు సాదర స్వాగత ఏర్పాట్లు చేస్తున్నారు...సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు గురువారం ఉదయం నగరానికి చేరుకున్నారు. ఏర్పాట్లును పరిశీలించారు. ఆహ్వాన సంఘంతో ప్రత్యేకంగా భేటి అయ్యారు. అనిల్ గార్డెన్‌లో జరుగుతోన్న ఏర్పాట్లు పరిశీలించారు. ఆయనతోపాటు సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు డి. రమాదేవి, వి. వెంకటేశ్వర్లు, సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్, ఎం. మోహన్‌రావు, గోగుల శ్రీనివాసులు, నగర నాయకులు కాయం శ్రీనివాసులు, సూర్యనారాయణ, అల్లాడి గోపాల్ తదితరులు అనిల్ గార్డెన్‌లో ఏర్పాట్లు పరిశీలించారు.

కమ్యూనిస్టుల ఉద్యమాలకు నెలవు...పుచ్చలపల్లి సుందరయ్య .. జక్కా వెంకయ్య...డాక్టర్ రామచంద్రారెడ్డి...డాక్టర్ శేషారెడ్డి ఎందరో విప్లవ శిఖరాలు నడయాడిన నేల...ప్రజా ఉద్యమాలకు పుట్టినిల్లు....మతోన్మాదులకు సింహస్వప్నం..సారా ఉద్యమంతో ప్రపంచం దృష్టిని ఆకర్షించి...కూలీ పోరాటాలు....భూ పోరాటాలతో పేదలకు పట్టెడన్నం పెట్టిన అరుణపతాకం...కార్మికులు...కర్షకులు...కష్టజీవుల హక్కుల కోసం నిరతరం సగర్వంగా నిలిచిన ఎర్రజెండా పండుగకు నెల్లూరు నగరం ముస్తాబైంది...మూడు రోజులు జరగనున్న రాష్ట్ర మహాసభలు జనం గుండెల నిండుగా కనిపిస్తోంది. రాష్ట్ర నలుమూల నుంచి విచ్చేయనున్న ప్రతినిధులకు సాధర స్వాగతం పలికి. అతిథి మర్యాదలు చేయడానికి సిద్ధమయ్యారు. ఎర్రజెండా పండుగను జనం గుండెల నిండుగా జరుపుకుంటున్నారు. 47 సంవత్సరాల క్రితం జరిగిన సభలు..ఇప్పటి తరానికి గుర్తులేవు...ప్రస్తుతం జరగనున్న సభలు ప్రజలకు గుర్తుండిపోయేలా కనిపిస్తున్నాయి....

అనిల్ గార్డెన్ వద్ద ఎర్ర కోట నమూనాలో స్వాగత ద్వారం ఏర్పాటు

15వ డివిజన్‌లో సీతారాం ఏచూరి, సుందరయ్య, జెక్కా వెంకయ్యల పేరుతో ఏర్పాటు చేసిన ఆర్చ్



మహాసభల వేదిక ఏర్పాట్లను పరిశీలిస్తున్న వివిఎస్ఆర్, రమాదేవి, వెంకటేశ్వర్లు, మూలం రమేష్

ఆర్‌టిసి జంక్షన్‌లో ఎర్రతోరణాల తో ముస్తాబు

ఆత్మకూరు బస్టాండు వద్ద ఎర్ర తివాచీని తలపిస్తోన్న ప్రచారం

మహాసభల ఏర్పాట్లపై ఆహ్వాన సంఘం సభ్యులతో చర్చిస్తున్న 'వివిఎస్ఆర్'